www.epaper.asthramdaily.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం

తెలుగు దిన పత్రిక

సంగారెడ్డి- హైదరాబాద్ | ఆదివారం,నవంబర్1,2026 | ఎడిటర్: పి. జయరాం | సంపుటి: 1 | సంచిక:251 | పేజీలు: 8 | వెల: రూ.5/-

హైదరాబాద్‌లో హైడ్రా చర్యలు

హైదరాబాద్‌లోని రామాంతపూర్‌లో ఉన్న పెద్ద చెరువు వద్ద ఉద్రిక్తత నెలకొంది. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న నిర్మాణాలను 'హైడ్రా' అధికారులు కూల్చివేశారు. చెరువు స్థలాన్ని ఆక్రమణల నుంచి కాపాడే చర్యల్లో భాగంగా ఈ కూల్చివేతలు చేపట్టినట్లు తెలుస్తోంది.ఇందులో భాగంగా ఎఫ్‌టీఎల్ ప్రాంతంలో ఉన్న ఓ భారీ షెడ్డును అధికారులు తొలగించారు. అధికారుల చర్యలతో తాము తీవ్రంగా నష్టపోయామని ఆస్తుల యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 40 ఏళ్లుగా తాము క్రమం తప్పకుండా పన్నులు, విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నామని వారు తెలిపారు. గత మూడు రోజులుగా అధికారులు సర్వేలు నిర్వహిస్తున్నారని, ఈ నేపథ్యంలోనే తాము హైకోర్టును ఆశ్రయించామని బాధితులు వివరించారు.ముందుగా చెరువు ఎఫ్‌టీఎల్ హద్దులను స్పష్టంగా నిర్ణయించాలని, ఆ తర్వాతే చట్టపరమైన తమ భూములపై చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల కేంద్రంగా తెలంగాణ

- తయారీ రంగానికి ప్రాధాన్యం, 7.7 శాతం వృద్ధి
- ఎలక్ట్రానిక్స్ క్లస్టర్లు, హార్డ్‌వేర్ పార్కుల బలోపేతం

మివి మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ప్రారంభోత్సవంలో మంత్రి

హైదరాబాద్, (సామాన్యుడి అస్త్రం)



తెలంగాణను దేశంలోనే ప్రముఖ ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు(పేర్కొన్నారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను అవకాశాలుగా మలుచుకునేలా టెక్నాలజీ, ఇన్నోవేషన్, మ్యానుఫాక్చరింగ్ రంగాలను అనుసంధానిస్తూ కాంప్రహెన్సివ్ ఇండస్ట్రియల్ ఎకో సిస్టమ్‌ను రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలోని ఈ-సిటీలో రూ.200 కోట్ల పెట్టుబడితో ఆవిష్కరణ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మివినూతన మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో తయారీ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందన్నారు. 202526లో రాష్ట్ర తయారీ రంగం 7.7 శాతం వృద్ధి రేటును నమోదు చేసిందన్నారు. రాష్ట్ర పారిశ్రామిక స్థూల విలువ జోడింపు(జీఎస్ వీఏ)లో తయారీ రంగం వాటా రూ.1.37 లక్షల కోట్లకు చేరిందన్నారు.తెలంగాణ రైజింగ్2047 విజన్‌లో భాగంగా ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్లు, హార్డ్ వేర్ పార్కులను మరింత బలోపేతం చేసేలా ప్రత్యేక కార్యాచరణను రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. చిప్ డిజైన్, సెమీకండక్టర్ తయారీ, ఎలక్ట్రానిక్ విడిభాగాల ఉత్పత్తిలోనూ తెలంగాణను ముందంజలో నిలపాలన్నదే తమ లక్ష్యమన్నారు. రీసెర్చ్, ప్రొడక్ట్ డిజైన్ నుంచి విడి భాగాలు, ఎండ్ ప్రొడకట్స్ తయారీ వరకు అన్ని కార్యకలాపాలు రాష్ట్రంలోనే జరిగేలా కంపెనీలను ప్రోత్సహిస్తున్నామన్నారు.

రాప్తాడు ఘటన

బాధితురాలి తల్లికి సీఎం ఫోన్



- రాప్తాడులో దారుణం.. పదో తరగతి విద్యార్థినిపై ఉన్మాది దాడి
- విద్యార్థిని తల్లితో ఫోన్‌లో మాట్లాడిన సీఎం చంద్రబాబు
- ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని భరోసా
- నిందితుడిని పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని హామీ

అమరావతి, అక్టోబర్31(సామాన్యుడి అస్త్రం)

అనంతపురం జిల్లాలోని రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన పదో తరగతి విద్యార్థిని తల్లితో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "మీరు ధైర్యంగా ఉండండి. మీ కుమార్తెను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలు చేద్దాం. ప్రభుత్వం మీకు అండగా నిలుస్తుంది" అని భరోసా ఇచ్చారు. ఈ దారుణానికి పాల్పడిన నిందితుడిని తక్షణమే పట్టుకుని చట్ట ప్రకారం కఠినంగా శిక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు.అనంతరం, విద్యార్థినికి అందుతున్న వైద్య సేవలు, ఆరోగ్య పరిస్థితిపై ముఖ్యమంత్రి స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీతతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించడంలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని సూచించారు. ఇదే ఘటనలో గాయపడిన మరో విద్యార్థినికి కూడా అత్యుత్తమ చికిత్స అందించాలని సంబంధిత అధికారులను సీఎం ఆదేశించారు. పాఠశాలలో జరిగిన ఈ ఘటనపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

తెలంగాణలో ఐదు రోజుల వర్ష సూచన

- నేటి నుంచి నవంబర్ 4 వరకు వానలు కురిసే అవకాశం
- హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం




హైదరాబాద్(సామాన్యుడి అస్త్రం)

అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో రానున్న ఐదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. నేటి నుంచి నవంబర్ 4వ తేదీ వరకు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో వార్నింగ్ జారీ చేసింది.వాతావరణ శాఖ నివేదిక ప్రకారం, అల్పపీడనం వాయుగుండంగా బలపడి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదులుతోంది.

బంగాళాఖాతంలో కొత్త వాయుగుండం

- బంగాళాఖాతంలో ఏర్పడిన కొత్త వాతావరణ వ్యవస్థ
- ఇస్రోకు చెందిన ఇన్ శాట్-3డీఎస్ శాటిలైట్ ద్వారా గుర్తింపు



న్యూఢిల్లీ(సామాన్యుడి అస్త్రం)

బంగాళాఖాతంలో మరో తుపాను రూపుదిద్దుకుంటోంది. అర్నబ్ తుపాను తీరం దాటిన కొద్ది రోజులకే, ఆగ్నేయ బంగాళాఖాతంలో మేఘాలు దట్టంగా ఏర్పడి ఒక వ్యవస్థగా మారుతున్న దృశ్యాలను ఇస్రోకు చెందిన ఇన్ శాట్-3 డీఎస్ శాటిలైట్ శనివారం ఉదయం గుర్తించింది. ఈ వ్యవస్థ ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదులుతుండటంతో అధికారులు దీనిని నిశితంగా గమనిస్తున్నారు.అక్టోబర్ 29న దక్షిణ అండమాన్ సముద్రం, దాని పరిసర ప్రాంతాల్లో అల్పపీడనంగా మొదలైన ఈ వ్యవస్థ, పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది.

తెలంగాణలో అమిత్‌షా పర్యటన రేపే

నవంబరు 2న మధ్యాహ్నం 2 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి రానున్న అమిత్‌షా



- జగ్జీవన్ విగ్రహం నుంచి మహా పాదయాత్ర..
- ఎంజే మార్కెట్ వద్ద కార్నర్ మీటింగ్..
- ఏర్పాట్లను పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్ అక్టోబరు 31 (సామాన్యుడి అస్త్రం)

తెలంగాణలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పర్యటన ఖరారైంది. నవంబరు 2న మధ్యాహ్నం 2 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి రానున్న అమిత్‌షా.. అక్కడ నుంచి కాకతీయ హోటల్‌కు వెళతారు. సాయంత్రం 4 గంటలకు 'ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం..

స్కూల్‌లో దారుణం

పదో తరగతి విద్యార్థినిపై ఎలక్ట్రిక్ రంపంతో పాశవిక దాడి!



హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

అనంతపురం జిల్లాలోని రాప్తాడు మండలంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినిపై ఓ వ్యక్తి చెట్లను కోసే ఎలక్ట్రిక్ రంపంతో దాడి చేశాడు. ఈ ఘటనలో బాలిక ముఖం, తల, వీపు భాగాల్లో చాలా తీవ్రమైన గాయాలయ్యాయి. ఆమెను చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించారు.

హైదరాబాద్‌లో ఈడీ సోదాలు

రూ. 26 కోట్ల సైబర్ ఫ్రాడ్ కేసు..



హైదరాబాద(సామాన్యుడి అస్త్రం)

సైబర్ మోసానికి సంబంధించిన భారీ మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైదరాబాద్‌లో సోదాలు నిర్వహించింది. అల్లంరాజు సత్యనారాయణమూర్తికి చెందిన మూడు ప్రాంగణాల్లో ఈ తనిఖీలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

జీహెచ్ఎంసీ తీరుపై హైకోర్టు ఆగ్రహం

- నిర్మాణాలపై జీహెచ్ఎంసీ వైఖరిపై హైకోర్టు ఆగ్రహం
- అనుమతులిచ్చి, క్రమబద్ధీకరించి మీరే కూల్చేస్తారా? అని ప్రశ్న


హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

'నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం, అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరించడం మీరే చేసి, ఇప్పుడు మళ్లీ వాటిని కూల్చివేయమని అడగడమేంటి?' అంటూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)పై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. భవన నిర్మాణ అనుమతులు, కూల్చివేతల విషయంలో జీహెచ్ఎంసీ వైరుధ్యపూరిత వైఖరిని కోర్టు తీవ్రంగా తప్పుబట్టింది.మల్కాజిగిరి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న డిఫెన్స్ హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీకి సంబంధించిన వివాదంపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సొసైటీ పరిధిలోని ప్లాట్లలో హైడ్రా చేపట్టిన కూల్చివేతలను సవాల్ చేస్తూ నర్సింహారెడ్డి తదితరులు



పిటిషన్ దాఖలు చేశారు.మరోవైపు, సొసైటీకి చెందిన 6,039 చదరపు గజాల స్థలంలో జీహెచ్ఎంసీ డంపింగ్ యార్డ్ నిర్మించి, వాహనాలు పార్క్ చేస్తోందని సొసైటీ మరో పిటిషన్ వేసింది.

హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తత..



- ఇంజిన్ రూమ్‌లో మంటలను ఆర్పివేసి ప్రయాణం కొనసాగించిన సిబ్బంది
- రెండు దాడుల్లో మొత్తం 29 మంది భారతీయులు క్షేమమన్న కేంద్ర మంత్రి
- పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని తెలిపిన భారత ప్రభుత్వం

న్యూఢిల్లీ.(సామాన్యుడి అస్త్రం)

హర్మూజ్ జలసంధిలో తీవ్ర ఉద్రిక్తత నడుమ 27 మంది భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న ఓ ఆయిల్ ట్యాంకర్‌పై దాడి జరిగింది. పనామా జెండాతో ఉన్న ఎంటీ లూయిస్-1 అనే ఈ నౌకను లక్ష్యంగా చేసుకుని లింపెట్ మైన్స్‌తో పేలుళ్లకు పాల్పడ్డారు. అయితే, ఈ ఘటనలో సిబ్బంది అంతా సురక్షితంగా బయటపడ్డారని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.ఒమన్ తీరానికి 25 నాటికల్ మైళ్ల దూరంలో గురువారం ఈ ఘటన చోటుచేసుకుంది.ఓ చిన్న పడవలో వచ్చిన దుండగులు, నౌకకు రెండు లింపెట్ మైన్స్‌ను అంటించారు.

ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల కేంద్రంగా తెలంగాణ


రీసెర్చ్, ప్రొడక్ట్ డిజైన్ నుంచి విడి భాగాలు, ఎండ్ ప్రొడకట్స్ తయా రీ వరకు అన్ని కార్యకలాపాలు రాష్ట్రంలోనే జరిగేలా కంపెనీలను ప్రోత్సహిస్తున్నామన్నారు.స్థానిక పరిశ్రమలను గ్లోబల్ సప్లై చైన్‌తో అనుసంధానిం చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. యువతకు నైపు ణ్య శిక్షణ ఇచ్చి, ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించామని మంత్రి తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన మివి సంస్థ ఇయర్ బడ్స్, హెడ్‌ఫోన్స్, స్పీకర్లు, సౌండ్‌బార్లు తదితర ఆడియో ఉత్పత్తులను తయారు చేస్తోందని వివరించారు. తాజాగా మివి వన్ 5జీ స్మార్ట్ ఫోన్‌తో మొబైల్ తయారీ రంగంలోకి కూడా అడుగు పెట్టిందన్నారు. కార్యక్రమంలో టీజీఐఐసీ ఎండీ శశాంక, ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి, మివి ప్రతినిధులు విశ్వనాథ్ కందుల, మిధుల దేవభక్తుని తదితరులు పాల్గొన్నారు.



బంగాళాఖాతంలో కొత్త వాయుగుండం..

మొదటి పేజీ తరువాయి

అక్టోబర్ 31 సాయంత్రం నాటికి ఇది వాయుగుండంగా బలపడింది. రానున్న రెండు రోజుల్లో ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదిలే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేస్తోంది. తాజా శాటిలైట్ చిత్రాల్లో ఒక సుడి)లాగా వాయుగుండం స్పష్టంగా కనిపిస్తోంది.దీని ప్రభావంతో దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవుల్లో, ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడవచ్చని, ఆ సమయంలో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. అయితే, ప్రస్తుతానికి పోర్టులకు ఎలాంటి హెచ్చరికలు జారీ చేయలేదు.



తెలంగాణలో అమిత్‌షా పర్యటన రేపే

మొదటి పేజీ తరువాయి

అరాచక వాదాన్ని అంతం చేద్దాం (లోక్‌తంత్రా బచావో.. అరాచకత హటావో)' పేరుతో నిర్వహించే బషీర్‌బాగ్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి ఎంజే మార్కెట్ చౌరస్తా వరకూ మహా పాదయాత్రలో పాల్గొంటారు. 5 నుంచి 5.30 గంటల వరకూ ఎంజే మార్కెట్ వద్ద జరిగే కార్నర్ మీటింగ్‌లో ప్రసంగిస్తారు. ఆరు గంటలకు ఢిల్లీ బయలు దేరి వెళతారు. మధ్యాహ్నం 2-4 గంటల మధ్య గల రిజర్వు సమయంలో రాష్ట్ర ప్రముఖులతో అమిత్‌షా భేటీ అవుతారని సమాచారం.కాగా, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద మహా పాదయాత్ర ఏర్పాట్లను శనివారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పరిశీలించారు. అటుపై బర్కత్‌పురాలోని బీజేపీ హైదరాబాద్ నగర కార్యాలయంలో జరిగిన సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం, ఖైరతాబాద్‌లోని సాగర్ సొసైటీ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. సర్ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్ అసత్య ప్రచారాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ గళం విప్పాలని పిలుపునిచ్చారు. ఈ మహా పాదయాత్రలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొనాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎ?సలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ప్రత్యామ్నాయం కోసం బీజేపీ వైపు ఆకర్షితులవుతున్నారన్నారు. కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



తెలంగాణకు ఐదు రోజుల వర్ష సూచన..

మొదటి పేజీ తరువాయి

వాతావరణ శాఖ నివేదిక ప్రకారం, అల్పపీడనం వాయుగుండంగా బలపడి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదులుతోంది. దీని ప్రభావంతో ఈరోజు సాయంత్రం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలతో పాటు యాదాద్రి భువనగిరి, సిద్దిపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. రేపు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు పడతాయని అంచనా వేసింది.ముఖ్యంగా నవంబర్ 2, 3 తేదీల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. నవంబర్ 2న ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల్లో, నవంబర్ 3న నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడతాయని పేర్కొంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు మెరుపుల సమయంలో సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందాలని అధికారులు సూచించారు.



స్కూల్‌లో దారుణం..

మొదటి పేజీ తరువాయి

- పదో తరగతి విద్యార్థినిపై రంపంతో దాడి
- బాలిక ముఖం, తల, వీపుపై తీవ్ర గాయాలు
- అడ్డుకునేందుకు వెళ్లిన మరో విద్యార్థినికి గాయాలు

బాలికను ఆసుపత్రికి తరలించి చికిత్స

పాఠశాలలోకి వచ్చిన నిందితుడు విద్యార్థినిపై ఒక్కసారిగా దాడికి పాల్పడినట్లు సమాచారం. ఆమెపై దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన మరో విద్యార్థిని కూడా గాయపడింది. ఈ ఘటనతో పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనకు గురయ్యారు.వెంటనే



అప్రమత్తమైన ఉపాధ్యాయులు, విద్యార్థులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు. దాడికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. నిందితుడి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. తీవ్రంగా గాయపడిన బాలికకు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.స్కూల్‌లో కొన్ని మరమ్మతు పనులు జరుగుతున్నాయని హెడ్ మాస్టర్ తెలిపారు. నిందితుడు స్కూల్లోకి వస్తున్న సమయంలో ఉపాధ్యాయులు గమనించినప్పటికీ.. వర్కర్ అనుకున్నామని వెల్లడించారు. ఘటన జరిగినప్పుడు తరగతి గదిలో టీచర్ ఉన్నట్లు తెలిపారు. దాడి చేసిన వ్యక్తికి 25-30 ఏళ్ల వయసు ఉండొచ్చని అంచనా వేశారు. సరిగా గమనించే లోపే ఉన్మాది పారిపోయినట్లు పేర్కొన్నారు.కాగా, ధర్మవరం వైపు వెళుతుండగా ఆ ఉన్మాదిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆ యువకుడు బాలికకు సమీప బంధువేనని స్థానికులు చెబుతున్నారు.

హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తత..

మొదటి పేజీ తరువాయి

రెండు దాడుల్లో మొత్తం 29 మంది భారతీయులు క్షేమమన్న కేంద్ర మంత్రి
పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని తెలిపిన భారత ప్రభుత్వం

ఒమన్ తీరానికి 25 నాటికల్ మైళ్ల దూరంలో గురువారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఓ చిన్న పడవలో వచ్చిన దుండగులు, నౌకకు రెండు లింపెట్ మైన్స్‌ను అంటించారు. ఈ పేలుళ్ల కారణంగా ట్యాంకర్ ఇంజిన్ రూమ్‌లో మంటలు చెలరేగి, నౌక తాత్కాలికంగా నిలిచిపోయింది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది



మంటలను ఆర్పివేసి, నౌక ప్రయాణాన్ని తిరిగి ప్రారంభించారు. ఈ ఘటనలో పర్యావరణానికి ఎలాంటి నష్టం వాటిల్లలేదని యూకే మేరిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ తెలిపింది.ఈ ఘటనపై కేంద్ర నౌకాయాన శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ స్పందించారు. ఎంటీ లూయిస్-1 నౌకలోని 27 మంది భారతీయులు క్షేమంగా ఉన్నారని ఆయన ధ్రువీకరించారు. దీనికి ఒకరోజు ముందు, అక్టోబర్ 29న ఇదే జలసంధిలో ఎంటీ అర్జానా అనే మరో నౌకపై దాడి జరిగిందని, అందులో ఇద్దరు భారతీయులు ఉన్నారని తెలిపారు. రెండు ఘటనల్లో కలిపి మొత్తం 29 మంది భారతీయ నావికులు సురక్షితంగా ఉన్నారని, ప్రభుత్వం షిప్ మేనేజ్‌మెంట్ కంపెనీలతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తోందని వివరించారు.చిన్న పడవల ద్వారా నౌకలకు అంటించే అయస్కాంత శక్తి కలిగిన పేలుడు పదార్థాలనే లింపెట్ మైన్స్ అంటారు. వ్యూహాత్మకంగా కీలకమైన ఈ జలమార్గంలో తమ రవాణా ఆంక్షలను ఉల్లంఘిస్తున్న నౌకలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ ఈ తరహా దాడులకు పాల్పడుతోందనే ఆరోపణలు ఉన్నాయి.

జీహెచ్ఎంసీ తీరుపై హైకోర్టు ఆగ్రహం..



మొదటి పేజీ తరువాయి

- మల్కాజ్‌గిరి డిఫెన్స్ హౌసింగ్ సొసైటీ కేసులో తీవ్ర వ్యాఖ్యలు
- కౌంటర్లు దాఖలు చేసేందుకు జీహెచ్ఎంసీ, హైడ్రాకు తుది గడువు

జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్ ఈ కేసును విచారించారు. తమ వద్ద అన్ని అనుమతులు ఉన్నాయని, లేఅవుట్ కూడా క్రమబద్ధీకరించారని పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. దీనిపై స్పందించిన న్యాయమూర్తి, లేఅవుట్లను క్రమబద్ధీకరించిన తర్వాత, అందులోని ప్రజా వినియోగ స్థలాలను కాపాడాలని రెవెన్యూ, హైడ్రా శాఖలకు జీహెచ్ఎంసీ లేఖలు రాయడమేమిటని ప్రశ్నించారు. తమ సొంత స్థలంలోని నిర్మాణాలను తొలగించుకోకుండా, రెవెన్యూ శాఖను ఆశ్రయించాల్సిన అవసరం ఏమొచ్చిందని జీహెచ్ఎంసీని నిలదీశారు.ఈ నేపథ్యంలో, కౌంటర్లు దాఖలు చేసేందుకు జీహెచ్ఎంసీ, హైడ్రాలకు చివరి అవకాశంగా మూడు వారాల గడువు ఇస్తూ, తదుపరి విచారణను వాయిదా వేసింది.

హైదరాబాద్‌లో ఈడీ సోదాలు



మొదటి పేజీ తరువాయి

- హైదరాబాద్‌లో మూడు ప్రాంతాల్లో ఈడీ సోదాలు
- అల్లంరాజు సత్యనారాయణమూర్తి ఆస్తులే లక్ష్యంగా దాడులు
- భారీగా నగదు, రూ. 5 కోట్ల విలువైన స్థిరాస్తులు గుర్తింపు
- అధిక లాభాల ఆశ చూపి వెబ్‌సైట్ ద్వారా మోసం చేసినట్లు ఆరోపణలు

కేసు వివరాల ప్రకారం.. నిమేష్ అనే వ్యక్తిని ఫోన్ కాల్స్, టెలిగ్రామ్ సందేశాల ద్వారా కొందరు గుర్తుతెలియని వ్యక్తులు సంప్రదించి, అధిక లాభాల పేరుతో ప్రలోభపెట్టారు అనే వెబ్‌సైట్‌లో పెట్టుబడులు పెడితే భారీ రాబడి లభిస్తుందని నమ్మించారు. వారి మాటలను విశ్వసించిన బాధితుడు, 2023 మే నుండి 2024 మే మధ్య కాలంలో సుమారు రూ. 26.02 కోట్లను నిందితులు సూచించిన వివిధ బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశాడు. అయితే, పెట్టిన పెట్టుబడి గానీ, లాభాలు గానీ తిరిగి రాకపోవడంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఈ కేసును మనీలాండరింగ్ కోణంలో విచారించిన ఈడీ, బాధితుల నుండి అక్రమంగా సేకరించిన నిధులను నిందితులు బినామీ ఖాతాలు, వివిధ కంపెనీలకు మళ్లించినట్లు గుర్తించింది. బీటీఆర్ ఇండస్ట్రీస్, వెలుగు ట్రేడింగ్ కంపెనీ, ఆశ్రిత మెగా సొల్యూషన్స్, ఆశ్రిత ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ వంటి సంస్థల పేర్లతో లావాదేవీలు నిర్వహించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ అక్రమ నిధులతో హైదరాబాద్‌లో ఒక విల్లా ప్రాజెక్ట్‌ను కూడా ప్రారంభించినట్లు ఈడీ విచారణలో వెల్లడైంది.తాజాగా నిర్వహించిన సోదాల్లో అధికారులు కీలక పత్రాలను, డిజిటల్ ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. రూ. 6.40 లక్షల నగదును సీజ్ చేయడంతో పాటు, 11 బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ. 14 లక్షల నగదును స్తంభింపజేశారు. వీటితో పాటు దాదాపు రూ. 5 కోట్ల విలువైన ప్లాట్లు, విల్లా వంటి స్థిరాస్తులను గుర్తించినట్లు ఈడీ తన అధికారిక ప్రకటనలో పేర్కొంది.

వాయుసేన కొత్త వైస్ చీఫ్‌గా ఎయిర్ మార్షల్ ఐఎస్ వాలియా

నవంబర్ 1 నుంచి కొత్త బాధ్యతలు చేపట్టనున్న ఐఎస్ వాలియా
ప్రస్తుత వైస్ చీఫ్ అశుతోష్ దీక్షిత్‌కు ఎయిర్ చీఫ్‌గా పదోన్నతి
ఫైటర్ పైలట్‌గా వాలియాకు 3,200 గంటలకు పైగా అనుభవం
ప్రస్తుతం ఈస్టర్న్ ఎయిర్ కమాండ్ చీఫ్‌గా వాలియా సేవలు

న్యూఢిల్లీ, అక్టోబర్31

భారత వాయుసేన ఉన్నతస్థాయి నాయకత్వంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. వాయుసేన తదుపరి వైస్ చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్‌గా ఎయిర్ మార్షల్ ఇందర్‌పాల్ సింగ్ వాలియా (ఐ.ఎస్. వాలియా) నియమితులయ్యారు. నవంబర్ 1వ తేదీ నుంచి ఆయన ఈ నూతన బాధ్యతలను చేపట్టనున్నారు.ప్రస్తుత వైస్ చీఫ్ ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్, వాయుసేన 29వ అధిపతిగా (చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్) పదోన్నతి పొందనున్నారు. ప్రస్తుత ఎయిర్ చీఫ్ మార్షల్ ఏ.పి. సింగ్ 42 ఏళ్ల సుదీర్ఘ సేవ అనంతరం అక్టోబర్ 31న పదవీ విరమణ చేయనుండటంతో ఈ నియామకాలు జరిగాయి. దీక్షిత్ స్థానంలో వాలియా వైస్ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.

దేశ ఆర్థిక ప్రగతికి పారిశ్రామికాభివృద్ధి, నైపుణ్య మానవ వనరులే కీలకం

- 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ.. ఉపాధి కల్పనే లక్ష్యం
- డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ జాతీయ సదస్సులో మంత్రి వివేక్ వెంకటస్వామి



హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్య సాధనకు నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, సాంకేతిక పరిజ్ఞానం కీలకమని శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందించి, వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ స్వర్ణోత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సులో మంత్రి పాల్గొని ప్రసంగించారు. 'ఆర్థిక వృద్ధి, సుస్థిర అభివృద్ధి, ప్రజా విధానాలు' అనే అంశంపై జరిగిన చర్చల్లో భాగంగా దేశ, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అవసరమైన అంశాలను వివరించారు.దేశం స్థిరమైన ఆర్థిక వృద్ధిని సాధించాలంటే అభివృద్ధి అన్ని ప్రాంతాలకు, అన్ని వర్గాలకు చేరాలని మంత్రి అన్నారు. ఆర్థిక వృద్ధి అంటే కేవలం స్థూల దేశీయోత్పత్తి పెరగడం మాత్రమే కాదని, ప్రజలకు మెరుగైన ఆదాయం, యువతకు ఉపాధి, ప్రభుత్వానికి అధిక ఆదాయం సమకూరడంతోపాటు సంక్షేమ కార్యక్రమాలకు మరిన్ని నిధులు అందుబాటులోకి రావడమని వివరించారు. దేశ ఆర్థికాభివృద్ధిలో పారిశ్రామిక రంగం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే ఏటా 8 శాతం స్థిరమైన ఆర్థిక వృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకు పరిశోధన, నూతన ఆవిష్కరణలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా కృత్రిమ మేధ (ఏఐ) విస్తరణతో ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ రంగంలో మార్పులు వస్తున్నాయని, ఈ పరిణామాలకు అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని పిలుపునిచ్చారు.తెలంగాణలో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను తయారు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను అభివృద్ధి చేస్తోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 65 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని, ఇందుకోసం దాదాపు రూ.4 వేల కోట్ల పెట్టుబడితో ఆధునిక శిక్షణ సదుపాయాలు కల్పించామని తెలిపారు. రాష్ట్రంలో మరో 54 ఏటీసీలను వచ్చే ఏడాది నాటికి ప్రారంభిస్తామని తెలిపారు.పరిశ్రమలకు ఏ నైపుణ్యాలు అవసరమో వాటిని గుర్తించి, అందుకు అనుగుణంగా శిక్షణ పాఠ్యప్రణాళిక రూపొందించామని తెలిపారు. పరిశ్రమల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి, వారి అవసరాలకు అనుగుణంగా కోర్సులను రూపొందించడంతో పాటు బోధనా సిబ్బందికి కూడా ఆధునిక సాంకేతికతపై శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. గతంలో విద్యాసంస్థల్లో అందించే శిక్షణకు, పరిశ్రమలు కోరుకునే నైపుణ్యాలకు మధ్య ఉన్న అంతరాన్ని తొలగించడమే ఈ విధానం ప్రధాన ఉద్దేశమన్నారు.జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో వృద్ధాప్య జనాభా పెరుగుతున్న నేపథ్యంలో నైపుణ్యం కలిగిన కార్మికులకు డిమాండ్ పెరుగుతోందని మంత్రి వివరించారు. ఆయా దేశాలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాలతో పాటు స్థానిక భాష, పని సంస్కృతి, క్రమశిక్షణపై యువతకు శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. విదేశాల్లో పనిచేసే అవకాశాలను అందిపుచ్చుకునేందుకు యువత సిద్ధం కావాలని సూచించారు.విదేశీ ఉద్యోగాల ద్వారా యువతకు మెరుగైన ఆదాయం లభించడంతో పాటు, వారు స్వదేశానికి పంపే నగదు దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా దోహదపడుతుందని అన్నారు. విదేశాల్లో ఉద్యోగాలు సాధించే భారతీయుల సంఖ్య పెరిగితే అంతర్జాతీయంగా దేశానికి ఉన్న ప్రాధాన్యం, ప్రాతినిధ్యం కూడా బలోపేతమవుతాయని తెలిపారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒకే నైపుణ్యంతో కొనసాగడం సాధ్యం కాదని, యువత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని మంత్రి సూచించారు. నిరంతరం చదవడం, కొత్త విషయాలు నేర్చుకోవడం, తమ వృత్తిపరమైన సామర్థ్యాలను పెంచుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థుల్లో ఈ లక్షణాలను పెంపొందించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు.ఐదు దశాబ్దాలుగా మానవ వనరుల అభివృద్ధి, శిక్షణ కార్యక్రమాల ద్వారా సేవలందిస్తున్న డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థను మంత్రి అభినందించారు. ఇలాంటి సంస్థలు మరిన్ని ఏర్పడాలని, పరిశోధన, విజ్ఞాన మార్పిడి, అనుభవాల పంచుకోవడం ద్వారా దేశాభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. దేశం, సమాజం, భవిష్యత్ తరాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు.

ఎల్‌నినో ఎఫెక్ట్.. తాగునీటి కోసం రూ.120 కోట్లు.. మంత్రి సీతక్క కీలక నిర్ణయం



- ఎల్‌నినో ప్రభావం ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు
- నాలుగు జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయానికి రూ.120 కోట్లు
- ఇతర జిల్లాలకు ఒక్కోటి రూ.కోటి చొప్పున నిధులు
- బోరుబావులు, ట్యాంకర్లతో నీటి సరఫరాకు ఏర్పాట్లు
- స్థానిక నీటి వనరులను అందుబాటులో ఉంచాలని ఆదేశం

హైదరాబాద్, (సామాన్యుడి అస్త్రం)

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ప్రత్యామ్నాయ తాగునీటి ఏర్పాట్ల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేసింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయ తాగునీటి అవసరాల కోసం రూ.120 కోట్లు కేటాయించినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఇతర జిల్లాల్లో తక్షణ అవసరాల కోసం ఒక్కో జిల్లాకు రూ.కోటి చొప్పున నిధులు ఆమోదించినట్లు తెలిపారు.రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై శనివారం ఉదయం మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటి ఎద్దడి ఎదురయ్యే ప్రాంతాల్లో స్థానిక నీటి వనరులను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట బోరుబావులను అద్దెకు తీసుకోవడంతో పాటు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు రవాణా ఏర్పాట్లు చేయాలని సూచించారు.చేతిపంపులు, సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ నీటి సరఫరా పథకాలు, బావులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ సరఫరాకు అంతరాయం ఏర్పడే గ్రామాలు, భూగర్భ జలాలు అడుగంటిన ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. నీటి పొదుపు, ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఇటీవల హైదరాబాద్, మేడ్చల్, ఖమ్మం, యాదాద్రి తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని సీతక్క సూచించారు. తాగునీటి వనరుల వద్ద ఉన్న ఇంకుడు గుంతలు, మ్యాజిక్ పిట్లలోకి నీరు చేరేలా చూడాలని, నిర్మాణంలో ఉన్న పనులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు

22ఏ'లో లేని భూముల రిజిస్ట్రేషన్ తిరస్కరించొద్దు



- సబ్‌రిజిస్ట్రార్లకు ఆ హక్కు లేదు: హైకోర్టు

హైదరాబాద్, అక్టోబరు 31(సామాన్యుడి అస్త్రం)

22-ఏ(నిషేధిత జాబితా)లో లేని భూముల రిజిస్ట్రేషన్‌ను తిరస్కరించే హక్కు సబ్ రిజిస్ట్రార్లకు లేదని హైకోర్టు పేర్కొంది. ఫలానా భూములను రిజిస్టర్ చేయవద్దంటూ తహసీల్దార్ లేదా దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ లేఖ రాసినంత మాత్రాన ఆయా భూముల రిజిస్ట్రేషన్ నిలిపివేయడం కుదరదని స్పష్టం చేసింది. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం సర్వే నెంబర్ 556, 557, 558, 585లలోని తమ భూముల రిజిస్ట్రేషన్‌కు అధికారులు తిరస్కరిస్తున్నారంటూ శీలం నిర్మల, మారుపాక వెంకట్‌రెడ్డి, విజయలక్ష్మి, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు హైకోర్టులో వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు.ఆ భూములు వెంకటేశ్వరస్వామి ఆలయానికి చెందినవని, వాటిని రిజిస్టర్ చేయరాదని దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు లేఖ రాయడంతో తమ భూముల రిజిస్ట్రేషన్‌కు వారు తిరస్కరిస్తున్నారని పిటిషనర్లు పేర్కొన్నారు. ఆ పిటిషన్లపై విచారణ చేపట్టిన జస్టిస్ రేణుక యారధర్మాసనం.. రిజిస్ట్రేషన్ జరిగినప్పటికీ భూముల టైటిల్ (యాజమాన్య హక్కుల)కు సంబంధించిన అంశాన్ని సంబంధిత ట్రిబ్యునల్ లేదా సివిల్ కోర్టులో తేల్చుకోవచ్చని పేర్కొంది. ప్రస్తుతానికి పిటిషనర్ల భూముల రిజిస్ట్రేషన్లను మాత్రం నిలిపేయడానికి వీలులేదని తేల్చిచెప్పింది.

అమ్మాయిల హాస్టల్ ముసుగులో ఫెర్టిలిటీ రాకెట్.. హైదరాబాద్‌లో గుట్టురట్టు!



- బేగంపేట గర్ల్స్ హాస్టల్‌పై పోలీసుల ఆకస్మిక దాడి
- హాస్టల్ ముసుగులో అక్రమంగా ఫెర్టిలిటీ రాకెట్ నిర్వహణ
- పలు రాష్ట్రాల యువతుల నుంచి అండాల సేకరణ, అమ్మకం
- పది మంది యువతులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- వివిధ ఐవీఎఫ్ కేంద్రాలకు అండాలు సరఫరా చేస్తున్నట్లు అనుమానం

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

హైదరాబాద్‌లోని బేగంపేటలో గర్ల్స్ హాస్టల్ ముసుగులో సాగుతున్న భారీ అక్రమ ఫెర్టిలిటీ రాకెట్‌ను పోలీసులు రట్టు చేశారు. ప్రకాశ్ నగర్‌లోని 'అమినీత గర్ల్స్ హాస్టల్'పై బేగంపేట పోలీసులు, మల్కాజ్‌గిరి స్పెషల్ ఆపరేషన్ టీమ్ సంయుక్తంగా దాడులు నిర్వహించి, ఈ అక్రమ దందాను వెలుగులోకి తెచ్చింది.ఏడాది కాలంగా మహిళల హాస్టల్ పేరుతో ఈ అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. బిహార్, ఉత్తరప్రదేశ్, ఒడిశా వంటి వివిధ రాష్ట్రాల నుంచి యువతులను ఇక్కడికి తీసుకువచ్చి, వారి నుంచి అండాలను సేకరించి పలు సంతాన సాఫల్య కేంద్రాలకు విక్రయిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. కేవలం అండాలే కాకుండా, కొందరు పురుషుల నుంచి వీర్య నమూనాలను కూడా సేకరించినట్లు పోలీసులకు పక్కా ఆధారాలు లభించాయి.ఈ దాడుల్లో భాగంగా బిహార్, ఉత్తరప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన సుమారు 10 మంది యువతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం వారిని విచారిస్తున్నామని, వారు ఇచ్చే సమాచారం ఆధారంగా తదుపరి చర్యలు చేపడతామని అధికారులు వెల్లడించారు. గర్ల్స్ హాస్టల్ పేరుతో అత్యంత రహస్యంగా ఈ అక్రమ దందాను నిర్వహించడం కలకలం సృష్టించింది. ఈ రాకెట్ వెనుక ఉన్న ప్రధాన సూత్రధారులు ఎవరు? ఏయే ఫెర్టిలిటీ కేంద్రాలతో వీరికి సంబంధాలు ఉన్నాయి? అనే కోణంలో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.

భూములు అమ్మిన చరిత్ర కేసీఆర్‌ది: మల్లు రవి

- అక్కడ ఫుట్‌బాల్ స్టేడియం ఏర్పాటు చేయాలి: వీహెచ్

న్యూఢిల్లీ, అక్టోబరు 30(సామాన్యుడి అస్త్రం)

బీఆర్ఎస్ హయాంలో విలువైన భూములు అమ్మిన చరిత్ర కేసీఆర్‌దని ఎంపీ మల్లు రవి ఆరోపించారు. విలువైన భూములు ఆక్రమణదారుల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డిదని ఆయన గుర్తు చేశారు. శనివారం న్యూఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మియాపూర్ భూములను తామే పరిరక్షించామని బీఆర్ఎస్ నేత హరీశ్ రావు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.రేవంత్ రెండున్నరేళ్లలోనే లక్షల కోట్ల ప్రభుత్వ భూములను పరిరక్షించారని తెలిపారు. మరోవైపు మియాపూర్‌లోని 80ఎకరాల్లో ఫుట్‌బాల్ స్టేడియం, బహిరంగ సభలు నిర్వహించుకోవడానికి స్థలం కేటాయించాలని సీఎం రేవంత్‌కు తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ సలహాదారుడు వి.హనుమంతరావు విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై త్వరలో ముఖ్యమంత్రిని స్వయంగా కలిసి మాట్లాడుతానని చెప్పారు



బీసీల జోలికొస్తే ఊరుకోం



◆2028లో బీసీలదే రాజ్యం!

◆టీఆర్పీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

టీఆర్పీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్నచేపట్టిన బీసీ రాజ్యాధికార యాత్ర శనివారం వెయ్యి కిలోమీటర్లు పూర్తి చేసుకుని 38వ రోజుకు చేరుకుంది. 38వ రోజు పాదయాత్ర మిర్యాలగూడకు చేరుకోగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు వైద్యం వెంకటేశ్వరులు అధ్యక్షతన నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో తీన్మార్ మల్లన్న మాట్లాడారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి బీసీలను, బీసీ ఉద్యోగులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని మల్లన్న ఆగ్రహం వ్యక్తం చేశారు.తాజా వార్తలు సేవ'బీసీ ఉద్యోగులారా ధైర్యంగా ఉండండి.. బీసీల జోలికొస్తే ఖబర్దార్! ఎక్కడా అడుగు కూడా పెట్టలేరు!' అని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని తీవ్రంగా హెచ్చరించారు. మిర్యాలగూడ అసెంబ్లీని కచ్చితంగా బీసీల వశం చేసి, బీసీ బిడ్డనే ఎమ్మెల్యేగా గెలిపిస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ ఉద్యమ సమయంలో 'ఇంటికో కేసీఆర్' ని తయారు చేస్తామని చెప్పి, పాలనలోకి వచ్చాక 'ఇంటికో తాగుబోతును' తయారు చేశారని మండిపడ్డారు.జనాభాలో కేవలం 5.3% ఉన్న రెడ్డి, వెలమలకు ఈడబ్ల్యూఎస్ పేరుతో దొంగతనంగా 10% రిజర్వేషన్లు కల్పించారని మల్లన్న మండిపడ్డారు. రాష్ట్రంలో 1,01,000 మంది ఇళ్లు లేక రోడ్లపై, 34,000 మంది గుడిసెలలో, 8 లక్షల మంది దళితులు రేకుల షెడ్లలో బతుకుతున్నారని సర్కారు లెక్కలు చెబుతున్నాయన్నారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు బీసీల ఆత్మగౌరవానికి, రెడ్ల అహంకారానికి మధ్య జరుగుతున్న యుద్ధమని, గ్రాడ్యుయేట్లంతా ఓటు నమోదు చేసుకుని బీసీలకే ఓటేయాలని పిలుపునిచ్చారు. 2028లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి బీసీ కుటుంబానికి 2 ఎకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చారు.

అమిత్ షా రాకతో హైదరాబాద్‌లో రాజకీయ వేడి..



◆లక్ష మందితో బీజేపీ మహా పాదయాత్రకు సన్నాహాలు!

హైదరాబాద్:(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణ రాజకీయాలు కీలకంగా మారుతున్నాయి. హైదరాబాద్‌లో భారీ రాజకీయ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ సిద్ధమవుతోంది. 'ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం -- అరాచకాన్ని తరిమికొడదాం' అనే నినాదంతో నవంబర్ 2న నిర్వహించనున్న మహా పాదయాత్రను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షాహాజరుకానుండటంతో రాష్ట్ర బీజేపీ నాయకత్వం ఏర్పాట్లను వేగవంతం చేసింది. లక్ష మంది హైదరాబాద్ ప్రజలు, పార్టీ కార్యకర్తలను భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో చేపడుతున్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మహా పాదయాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. అమిత్ షాకు ఘనస్వాగతం పలకడంతో పాటు పాదయాత్రను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ పై చర్చించారు. భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకోవాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

నవంబర్ 2న హైదరాబాద్‌లో మహా పాదయాత్ర

బీజేపీ ప్రకటించిన తాజా వివరాల ప్రకారం, నవంబర్ 2న మధ్యాహ్నం 3 గంటలకు బషీర్‌బాగ్‌లోని నిజాం కాలేజీ సమీపంలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద పాదయాత్ర ప్రారంభం కానుంది. అక్కడి నుంచి మొజాంజాహీ మార్కెట్ చౌరస్తా వరకు కొనసాగనుంది. యాత్ర ముగిసిన అనంతరం అమిత్ షా అక్కడ జరిగే సభలో ప్రసంగించనున్నారు. పార్టీ కార్యకర్తలతో పాటు న్యాయవాదులు, వైద్యులు, మేధావులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు కూడా పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు బీజేపీ తెలిపింది.

కాంగ్రెస్‌పై బీజేపీ విమర్శలు

రాజ్యాంగబద్ధమైన సంస్థలపై కాంగ్రెస్ పార్టీ దాడులకు పాల్పడుతోందని, ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నం చేస్తోందని రాంచందర్ రావు ఆరోపించారు. ముఖ్యంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ విషయంలో కాంగ్రెస్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందన్నది బీజేపీ ప్రధాన అభ్యంతరం. ఈ అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు కాంగ్రెస్ ఆరోపణలకు సమాధానం చెప్పడమే మహా పాదయాత్ర ఉద్దేశమని పార్టీ నాయకత్వం వెల్లడించింది. మరోవైపు, నవంబర్ 1న ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించనున్న 'ఓట్ చోరీ' వ్యతిరేక ర్యాలీకి మరుసటి రోజే హైదరాబాద్‌లో బీజేపీ ఈ పాదయాత్ర చేపడుతుండటం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతో తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ మధ్య ూ×= అంశంపై రాజకీయ వాదోపవాదాలు మరింత వేడెక్కే అవకాశం కనిపిస్తోంది. అమిత్ షా పర్యటన, భారీ జనసమీకరణతో రాష్ట్ర రాజకీయాల్లో బీజేపీ తన బలాన్ని చాటుకోవాలని భావిస్తోంది.

ఎలక్ట్రానిక్స్ క్లస్టర్లు, హార్డ్‌వేర్ పార్కుల బలోపేతం

◆తయారీ రంగానికి ప్రాధాన్యం, 7.7 శాతం వృద్ధి

◆మివి మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ప్రారంభోత్సవంలో మంత్రి

హైదరాబాద్, అక్టోబర్ 31 (సామాన్యుడి అస్త్రం)



తెలంగాణను దేశంలోనే ప్రముఖ ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు(పేర్కొన్నారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను అవకాశాలుగా మలుచుకునేలా టెక్నాలజీ, ఇన్నోవేషన్, మ్యానుఫ్యాక్చరింగ్ రంగాలను అనుసంధానిస్తూ కాంప్రహెన్సివ్ ఇండస్ట్రియల్ ఎకోసిస్టమ్‌ను రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలోని ఈ-సిటీలో రూ.200 కోట్ల పెట్టుబడితో ఆవిష్కరణ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మివినూతన మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో తయా రీ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందన్నారు. 202526లో రాష్ట్ర తయారీ రంగం 7.7 శాతం వృద్ధి రేటును నమోదు చేసిందన్నారు. రాష్ట్ర పారిశ్రామిక స్థూల విలువ జోడింపు(జీఎస్ వీఏ)లో తయారీ రంగం వాటా రూ.1.37 లక్షల కోట్లకు చేరిందన్నారు.తెలంగాణ రైజింగ్2047 విజన్‌లో భాగంగా ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్లు, హార్డ్ వేర్ పా ర్కులను మరింత బలోపేతం చేసేలా ప్రత్యేక కార్యాచరణను రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. చిప్ డిజైన్, సెమీకండక్టర్ తయారీ, ఎలక్ట్రానిక్ విడిభాగాల ఉత్పత్తిలోనూ తెలంగాణను ముందంజలో నిలపాలన్నదే తమ లక్ష్యమన్నారు. రీసెర్చ్, ప్రొడక్ట్ డిజైన్ నుంచి విడి భాగాలు, ఎండ్ ప్రొడకట్స్ తయా రీ వరకు అన్ని కార్యకలాపాలు రాష్ట్రంలోనే జరిగేలా కంపెనీలను ప్రోత్సహిస్తున్నామన్నారు.స్థానిక పరిశ్రమలను గ్లోబల్ సప్లై చైన్‌తో అనుసంధానించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. యువతకు నైపు ణ్య శిక్షణ ఇచ్చి, ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించామని మంత్రి తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన మివి సంస్థ ఇయర్ బడ్స్, హెడ్‌ఫోన్స్, స్పీకర్లు, సౌండ్‌బార్లు తదితర ఆడియో ఉత్పత్తులను తయారు చేస్తోందని వివరించారు. తాజాగా మివి వన్ 5జీ స్మార్ట్ ఫోన్‌తో మొబైల్ తయారీ రంగంలోకి కూడా అడుగు పెట్టిందన్నారు. కార్యక్రమంలో టీజీఐఐసీ ఎండీ శశాంక, ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి, మివి ప్రతినిధులు విశ్వనాథ్ కందుల, మిధుల దేవభక్తుని తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర అభ్యంతరాలకు పరిష్కారం చూపండి



◆తుమ్మిడిహట్టి కోసం సమగ్ర వివరాలు సిద్ధం చేయండి

◆అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశం

బరాజ్ అలైన్‌మెంట్లు, సాంకేతిక అంశాలపై సమీక్ష

హైదరాబాద్, అక్టోబర్ (సామాన్యుడి అస్త్రం)

తుమ్మిడిహట్టి బరాజ్(నిర్మాణంపై మహారాష్ట్ర వ్యక్తం చేస్తున్న ముంపు, పర్యావరణ సంబంధిత ఆందోళనలకు సాంకేతికంగా సమర్థమైన, ఆచరణసాధ్యమైన పరిష్కారాలు రూపొందించాలని అధికారులను నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిఆదేశించారుప్రాజెక్టు సాగునీటి లక్ష్యాలకు భంగం కలగకుండా పర్యావరణ ప్రభావాన్ని తగ్గించే ఇంజినీరింగ్ మార్పులను పరిశీలించాలన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో ఇటీవల జరిగిన చర్చలకు కొనసాగింపుగా.. తుమ్మిడిహట్టి బరాజ్ సాంకేతిక అంశాలు, ప్రతిపాదిత అలైన్‌మెంట్లపై శనివారం మంత్రి ఉత్తమ్ తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.

వాస్తవ ముంపు ఎంతో నిర్ధారించాలి..

వివిధ జలాశయ నీటిమట్టాల వద్ద ప్రభావితమయ్యే భూముల విస్తీర్ణాన్ని సమగ్రంగా అంచనా వేయాలని అధికారులకు మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. వాస్తవంగా ఎంత మేర ముంపు ఏర్పడుతుందో నిర్ధారించేందుకు వివరమైన పటాలు సిద్ధం చేయాల న్నారు. నదీ గర్భ ప్రాంతాలు, అటవీ భూ ములు, పర్యావరణ సున్నిత మండలాలు, సంరక్షిత కోర్ ప్రాంతాలు, రెవెన్యూ భూములు, జనావాసాలను పటాల్లో స్పష్టంగా గు ర్తించాలని ఆయన సూచించారు. మహారాష్ట్ర ఆందోళనలను పరిష్కరించే మార్గాలను ఈ వివరాల ఆధారంగా పరిశీలించాలన్నారు. సమీక్షలో నీటిపారుదల శాఖ కార్యదర్శి ఈ శ్రీధర్, ఇంజినీర్ ఇన్ చీఫ్ (జనరల్) ఓవీ రమేశ్‌బాబు పాల్గొన్నారు.

మహారాష్ట్ర సీఎంతో చర్చలు..

నీటి నిల్వను, వినియోగాన్ని మెరుగుపరిచేందుకు తుమ్మిడిహట్టి బరాజ్ పూర్తిస్థాయి జలాశయ నీటిమట్టాన్ని (ఎఫ్ఆర్ఎల్) 148 మీటర్ల నుంచి 152 మీటర్లకు పెంచాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది. అక్టోబర్ 26న ముంబైలో మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమావేశమై.. ఈ ప్రతిపాదనపై చర్చించారు. సుందిళ్ల బరాజ్, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుతో కూడిన సమగ్ర వ్యవస్థ ద్వారా 77 టీఎంసీల నీటిని మళ్లించి, ఏడు జిల్లాల పరిధిలోని 5.85 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం.ప్రస్తుతం ప్రతిపాదిత 148 మీటర్ల నీటిమట్టం వద్ద నిల్వ సామర్థ్యం 2.182 టీఎంసీలు కాగా, 152 మీటర్లకు పెం చితే అది 5.697 టీఎంసీలకు చేరుతుంది. తద్వారా నీటి నిల్వ సామర్థ్యం రెట్టింపునకు మించి పెరుగుతుంది. ప్రతిపాదిత 152 మీట ర్ల నీటిమట్టం వద్ద కూడా ముంపు పరిమితంగానే ఉంటుందని ప్రాజెక్టు అంచనాలు సూచిస్తున్నాయి. తెలంగాణ, మహారాష్ట్రలో పునరావాసం, పునఃస్థాపనకు సంబంధించిన అవసరాలను పరిష్కరించవచ్చని ఈ అంచనాలు పేర్కొంటున్నాయి.

ఈఎన్‌సీ అడ్మిన్‌గా ప్రసాద్‌కు పూర్తి బాధ్యతలు

రాష్ట్ర నీటి పారుదల శాఖలో కీలక మార్పు చోటుచేసుకుంది. ఈఎన్సీ (అడ్మిన్)గా పనిచేస్తున్న టీ శ్రీనివాస్ స్థానంలోకే ప్రసాద్‌కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వ్యక్తిగత కారణా లతో టీ శ్రీనివాస్ విధుల నుంచి తప్పుకోవడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ప్రస్తుతం నీటి పారుదల శాఖలో చీఫ్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న ప్రసాద్‌కు ఈఎన్సీ అడ్మిన్‌గా బాధ్యతలను అదనంగా అప్పగించింది. తన సాధారణ విధులతోపాటు ఈ బాధ్యతలను కూడా నిర్వహించా లని ఆదేశిం చింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ నియామకం కొనసాగుతుం ది. శ్రీనివాస్‌ను అక్టోబర్ 31 సాయం త్రం నుంచి విధుల నుంచి రిలీవ్ చేస్తూ ప్రభుత్వం ఆదేశించింది.

బార్ల మీద స్పెషల్ ప్రివిలేజ్ ఫీజుపై మధ్యంతర స్టే

◆జీవో 205 అమలు 4 వారాలపాటు నిలిపివేసిన హైకోర్టు

హైదరాబాద్, అక్టోబరు 31(సామాన్యుడి అస్త్రం)

రాష్ట్రంలోని బార్ అండ్ రెస్టారెంట్‌ల నుంచి స్పెషల్ ప్రివిలేజ్ ఫీ వసూలు చేసే ఉద్దేశంతో అక్టోబర్ 19న ఎక్సైజ్‌శాఖ జారీచేసిన జీవో 205పై హైకోర్టు తాత్కాలికంగా స్టే విధించింది. ఆ జీవో అమలును నాలుగువారాలపాటు నిలిపేస్తున్నట్లు పేర్కొంది. స్పెషల్ ప్రివిలేజ్ ఫీ వసూలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ పలు బార్ల యజమానులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు.వీటిపై జస్టిస్ ఎన్.రాజేశ్వర్‌రావు ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇరువర్గాల వాదనలు విన్న



ధర్మాసనం.. స్పెషల్ ప్రివిలేజ్ ఫీ జీవో అమలును నాలుగు వారాలపాటు నిలిపేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. దీనిపై వివరణ ఇవ్వాలని ఎక్సైజ్‌శాఖకు నోటీసులు జారీచేస్తూ తదుపరి విచారణను నాలుగువారాలకు వాయిదా వేసింది.

ఏపీకి ఎస్‌బీఐ ఆపన్నహస్తం.. రూ. 5 కోట్ల భారీ విరాళం



అర్నబ్ తుపాను బాధితుల కోసం ఎస్‌బీఐ భారీ విరాళం
ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 5.01 కోట్లు అందజేత
సీఎం చంద్రబాబుకు చెక్ అందించిన ఎస్‌బీఐ ప్రతినిధులు
విరాళంపై ఎస్‌బీఐకి కృతజ్ఞతలు తెలిపిన ముఖ్యమంత్రి

అమరావతి, అక్టోబర్31,(సామాన్యుడి అస్త్రం)

అర్నబ్ తుపాను కారణంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకునేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ముందుకు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సహాయక చర్యలకు తమ వంతు మద్దతుగా ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 5 కోట్ల 1 లక్ష రూపాయల భారీ విరాళాన్ని అందించింది.నేడు అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఎస్‌బీఐ ప్రతినిధి బృందం కలిసింది. ఈ సందర్భంగా ఎస్‌బీఐ మేనేజింగ్ డైరెక్టర్ అమర రామ్మోహన్ రావు విరాళానికి సంబంధించిన చెక్కును ముఖ్యమంత్రికి అందజేశారు. తుపాను బాధితులను ఆదుకునేందుకు ఉదారంగా స్పందించి, భారీ విరాళం అందించినందుకు ఎస్‌బీఐ యాజమాన్యానికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.సీఎంను కలిసిన వారిలో ఎస్‌బీఐ అమరావతి సర్కిల్ సీజీఎం సుశీల్ కుమార్, జీఎం కుందన్ జ్యోతి, ఏజీఎం షేక్ షమీన్ భాను తదితరులు ఉన్నారు.



చిన్నారి చెల్లిని క్లాస్ రూములో నెత్తుటి మడుగులో చూశాక కన్నీళ్లు ఆగడం లేదు: నారా లోకేశ్



రాప్తాడులో బాలికపై దాడిని తీవ్రంగా ఖండించిన మంత్రి లోకేశ్
ఆడపిల్లల భద్రతకు భంగం కలిగిస్తే ఉక్కుపాదంతో అణిచేస్తామని హెచ్చరిక
పాఠశాల తరగతి గదిలో విద్యార్థినిపై రంపంతో దాడి చేసిన ఉన్మాది
ధర్మవరం సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
ఘటనపై సీఎం చంద్రబాబు, మంత్రులు దిగ్భ్రాంతి, కఠిన చర్యలకు ఆదేశాలు

అమరావతి, అక్టోబర్31,(సామాన్యుడి అస్త్రం)

అనంతపురం జిల్లా రాప్తాడులో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన అమానుష దాడిపై రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, గుండె బరువెక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. “చిన్నారి చెల్లిని క్లాస్ రూములో నెత్తుటి మడుగులో చూశాక కన్నీళ్లు ఆగడం లేదు. ఉన్మాది ఘాతుకం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది,” అని ఆయన అన్నారు. ఆడపిల్లలు, మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడబోదని, ఉన్మాదులను ఉక్కుపాదంతో అణిచివేస్తామని లోకేశ్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. మహిళల వైపు కన్నెత్తి చూడాలంటేనే భయపడే వాతావరణం సృష్టిస్తామని ఆయన స్పష్టం చేశారు. పిల్లల భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించేవారు ఎంతటివారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అసలేం జరిగిందంటే..

రాప్తాడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ వ్యక్తి నేరుగా పదో తరగతి గదిలోకి ప్రవేశించి, అక్కడ ఉన్న విద్యార్థినిపై చెట్ల కొమ్మలు నరికే రంపంతో విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో బాలిక ముఖం, తల, వీపు భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను రక్షించేందుకు ప్రయత్నించిన మరో విద్యార్థినిపై కూడా దుండగుడు దాడి చేసి గాయపరిచాడు. ఈ ఘటనతో పాఠశాలలో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి. ఉపాధ్యాయులు వెంటనే పోలీసులకు సమాచారం అందించి, తీవ్రంగా గాయపడిన బాలికను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

పోలీసుల అదుపులో నిందితుడు

ఘటన జరిగిన వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడి కోసం గాలింపు ముమ్మరం చేశారు. ధర్మవరం వైపు పారిపోతుండగా అతడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు ధర్మవరం మండలానికి చెందిన యువకుడిగా గుర్తించారు. బాధితురాలికి అతను దగ్గరి బంధువేనని స్థానికులు చెబుతున్నారు. వ్యక్తిగత కక్షల కారణంగానే ఈ దాడి జరిగి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు.

సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆవేదన, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది అత్యంత అమానుషమైన చర్య అని పేర్కొన్నారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని, ఆమె ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. హోంమంత్రి వంగలపూడి అనిత, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కూడా ఈ ఘటనపై స్పందించి, బాలికకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని, నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

విద్యార్థినిపై దాడి అమానుషం.. నిందితుడిని వదలొద్దు



రాప్తాడులో విద్యార్థినిపై దాడి ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆవేదన
నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఆదేశం
బాధితురాలి ఆరోగ్య పరిస్థితిపై అనంతపురం కలెక్టర్‌తో ఆరా
విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా

అమరావతి, అక్టోబర్31,(సామాన్యుడి అస్త్రం)

అనంతపురం జిల్లా రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన దాడి ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. తరగతి గదిలోకి చొరబడి ఓ ఉన్మాది విద్యార్థినిపై దాడికి పాల్పడటాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, ఇలాంటి అమానుష ఘటనలకు సమాజంలో చోటు లేదని స్పష్టం చేశారు.ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే పవన్ కల్యాణ్.. అనంతపురం జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిందితుడిని తక్షణమే అరెస్టు చేసి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితి గురించి ఆయన ఆరా తీశారు.దాడిలో గాయపడిన విద్యార్థినికి సాధ్యమైనంత మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. అదే ఘటనలో గాయపడిన మరో విద్యార్థినికి కూడా మెరుగైన చికిత్స అందేలా చూడాలని సూచించారు. బాధితురాలి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. ఈ దారుణ ఘటనపై తక్షణమే స్పందించి, కఠినమైన చర్యలకు ఉపక్రమించాలని ఆయన అధికారులకు స్పష్టం చేశారు.

ఉన్మాది దాడిలో గాయపడిన విద్యార్థిని బెంగళూరు తరలింపు.. గ్రీన్ చానల్ ఏర్పాటుకు లోకేశ్ చొరవ



ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన విద్యార్థినిక మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలింపు
మంత్రి నారా లోకేశ్ చొరవతో మెరుగైన వైద్యం ఏర్పాట్లు
బెంగళూరు మణిపాల్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడిన లోకేశ్
గ్రీన్ ఛానల్ కోసం కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపులు
అధికారులు, వైద్యులతో ఎప్పటికప్పుడు సమీక్ష

అమరావతి, (సామాన్యుడి అస్త్రం)

అనంతపురం జిల్లా రాప్తాడులోని జడ్పీ హైస్కూల్‌లో ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన పదో తరగతి విద్యార్థినిని మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించారు. రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక చొరవతో ఈ ఏర్పాట్లు చకచకా జరిగాయి. బాలికను బెంగళూరులోని ప్రఖ్యాత మణిపాల్ ఆస్పత్రిలో చేర్పించి, అత్యుత్తమ వైద్యం అందించాలని మంత్రి ఆదేశించారు.విషయం తెలిసిన వెంటనే స్పందించిన మంత్రి లోకేశ్, విద్యార్థినిని బెంగళూరు తరలించడానికి ముందే మణిపాల్ ఆసుపత్రికి చెందిన ఉన్నతస్థాయి వైద్యులతో ఫోన్‌లో మాట్లాడారు. బాలిక ఆరోగ్య పరిస్థితిని వివరించి, సాధ్యమైనంత ఉత్తమమైన చికిత్స అందించాలని వారిని కోరారు. అంతేకాకుండా, అంబులెన్స్ వేగంగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా ఆసుత్రికి చేరుకునేందుకు వీలుగా గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయాలని కర్ణాటక ప్రభుత్వంతో మంత్రి లోకేశ్ నేరుగా సంప్రదింపులు జరిపారు.దాడి ఘటన తెలిసిన క్షణం నుంచే మంత్రి లోకేశ్.. పోలీసు, విద్య, జిల్లా అధికార యంత్రాంగాలను అప్రమత్తం చేశారు. ప్రతిక్షణం అధికారులతో మాట్లాడుతూ పరిస్థితిని సమీక్షించారు. బాధితురాలికి మెరుగైన వైద్య సహాయం అందించడమే ఏకైక లక్ష్యంగా జిల్లా యంత్రాంగం, వైద్యులతో సమన్వయం చేసుకుంటూ బెంగళూరు తరలింపు ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

విద్యార్థినిపై విద్యుత్ రంపంతో దాడి.. బాధితురాలిని పరామర్శించిన పరిటాల సునీత




రాప్తాడులో క్లాస్‌రూమ్‌లో విద్యార్థినిపై రంపంతో దాడి
ఆసుపత్రిలో బాధితురాలిని పరామర్శించిన పరిటాల సునీత
ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా

అమరావతి,

అక్టోబర్31,((సామాన్యుడి అస్త్రం)

అనంతపురం జిల్లా రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చోటుచేసుకున్న దారుణ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది. పదో తరగతి విద్యార్థినిపై క్లాస్‌రూమ్‌లోనే విద్యుత్ రంపంతో దాడి చేసిన నిందితుడిని పోలీసులు గంటల వ్యవధిలోనే అరెస్ట్ చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన విద్యార్థిని పరిస్థితి విషమంగా ఉంది. ఆమెకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.ఘటన గురించి తెలిసిన వెంటనే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లి బాధితురాలిని పరామర్శించారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధితురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నిందితుడిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదని, కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. “రాప్తాడు స్కూల్‌లో చిన్నారిపై జరిగిన కిరాతక దాడి నన్ను తీవ్రంగా కలచివేసింది. నిందితుడిని పట్టుకుని అత్యంత కఠినమైన శిక్ష పడేలా చూడాలని పోలీసులను ఆదేశించాను” అని ఆయన తెలిపారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని తాను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ ఉదయం తరగతి గదిలో పాఠం జరుగుతుండగా నిందితుడు లోపలికి ప్రవేశించి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. అతడిని అడ్డుకోబోయిన మరో విద్యార్థినికి కూడా గాయాలయ్యాయి. దాడికి గల కారణాలపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

ఏపీకి మరో తుపాను గండం.. నెల్లూరు-నరసాపురం మధ్య తీరం దాటనున్న తీవ్ర తుపాను!



బంగాళాఖాతంలో బలపడుతున్న వాయుగుండం
నవంబర్ 2 నాటికి తీవ్ర తుపానుగా మారే సూచన
నెల్లూరు - నరసాపురం మధ్య తీరం దాటే అవకాశం ఉందన్న ఐఎండీ
గంటకు 120 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా

అమరావతి, (సామాన్యుడి అస్త్రం)


ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం వేగంగా బలపడుతోంది. ఇది రేపటికి తుపానుగా, ఆపై తీవ్ర తుపానుగా మారి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకురానుంది. ఈ తుపాను నవంబర్ 3వ తేదీ ఉదయం నెల్లూరు, నరసాపురం మధ్య తీరం దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. తీరం దాటే సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో పెను గాలులు వీస్తాయని, గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వేగాన్ని కూడా తాకొచ్చని హెచ్చరించింది.ప్రస్తుతం ఆగ్నేయ బంగాళాఖాతంలో అండమాన్ నికోబార్ దీవులకు సమీపంలో కేంద్రీకృతమై ఉన్న ఈ వాయుగుండం, గత 6 గంటల్లో గంటకు 30 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. ఈ (అక్టోబర్ 31) అర్ధరాత్రికి ఇది తీవ్ర వాయుగుండంగా, రేపటికి (నవంబర్ 1న) తుపానుగా, నవంబర్ 2 నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా మారనుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.శనివారం సాయంత్రం 5:30 గంటల సమయానికి ఈ వాయుగుండం చెన్నైకి తూర్పు ఆగ్నేయంగా 960 కిలోమీటర్ల దూరంలో, విశాఖపట్నానికి ఆగ్నేయంగా 980 కిలోమీటర్లు, మచిలీపట్నానికి ఆగ్నేయంగా 1,030 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. నవంబర్ 3వ తేదీ తెల్లవారుజామున ఇది దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరానికి సమీపంగా చేరుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.తుపాను హెచ్చరికల నేపథ్యంలో దక్షిణ కోస్తాంధ్ర జిల్లాల అధికార యంత్రాంగం అప్రమత్తమవుతోంది. సముద్రం అల్లకల్లోలంగా మారనున్నందున మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేయనున్నారు. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

అమరావతికి చేరుకున్న కేంద్ర బృందం.. అర్నబ్ తుపాను నష్టంపై సమీక్ష

రాష్ట్రంలో ప్రాథమికంగా రూ.4764 కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారుల వెల్లడి
విపత్తు నిర్వహణలో ఆర్టీజీఎస్, 'మన మిత్ర' పనితీరుపై కేంద్రం ప్రశంస
తుపాను ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం రెండు రోజుల పర్యటన

అమరావతి, అక్టోబర్31(సామాన్యుడి అస్త్రం)

అర్నబ్ తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందం రాష్ట్రానికి చేరుకుంది. కేంద్ర హోం శాఖ సంయుక్త కార్యదర్శి చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల బృందం సచివాలయానికి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు బృందానికి స్వాగతం పలికారు.అనంతరం సచివాలయంలోని ఆర్టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర బృందానికి, ఆర్టీజీఎస్ అధికారులు తుపాను నష్టంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం, తుపాను వల్ల రాష్ట్రానికి రూ.4764 కోట్ల నష్టం వాటిల్లిందని, 12 జిల్లాలు ప్రభావితమయ్యాయని తెలిపారు. ముఖ్యంగా కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విపత్తు నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానాలపై కేంద్ర బృందం ప్రత్యేక ఆసక్తి చూపింది. ముఖ్యంగా 'మన మిత్ర' వాట్సాప్ వేదిక ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని రియల్ టైమ్‌లో పరిష్కరించడాన్ని అధికారులు అభినందించారు. ఇదొక మంచి ప్రయత్నమని, ఇతర రాష్ట్రాలు కూడా ఇలాంటి విధానాన్ని అనుసరించేలా సూచిస్తామని కేంద్ర బృందం సభ్యులు పేర్కొన్నారు.ఈ బృందం నేటి నుంచి రెండు రోజుల పాటు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనుంది. క్షేత్రస్థాయిలో నష్టాన్ని పరిశీలించిన తర్వాత కేంద్రానికి నివేదిక సమర్పించనుంది. రాష్ట్రానికి అవసరమైన సాయం అందేలా చూస్తామని కేంద్ర బృందం హామీ ఇచ్చింది.



ఇది నిజం గెలిచిన రోజు.. న్యాయం జరిగిన రోజు

చంద్రబాబు జైలు నుంచి విడుదలై నేటికి మూడేళ్లు పూర్తి
సోషల్ మీడియాలో భావోద్వేగ పోస్ట్ పెట్టిన నారా లోకేశ్
అది నిజం గెలిచిన రోజు, న్యాయం జరిగిన రోజని వ్యాఖ్య
గత వైసీపీ ప్రభుత్వంపై కక్ష రాజకీయాల ఆరోపణలు
స్కిల్ కేసులో 53 రోజులు జైలులో ఉన్న చంద్రబాబు

అమరావతి, అక్టోబర్31,(సామాన్యుడి అస్త్రం)

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, తన తండ్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు జైలు నుంచి విడుదలైన రోజును గుర్తుచేసుకుంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. సరిగ్గా మూడేళ్ల క్రితం ఇదే రోజున (అక్టోబరు 31) చంద్రబాబు జైలు నుంచి విడుదలయ్యారని, ఆ రోజు నిజం గెలిచిందని, న్యాయం జరిగిందని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు లోకేశ్ శనివారం సోషల్ మీడియాలో ఒక భావోద్వేగ పోస్ట్ పెట్టారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబుపై కక్ష సాధింపు చర్యలు చేపట్టారని లోకేశ్ ఆరోపించారు. "గొడ్డలి పార్టీ



ఐదేళ్ల పాలనలో, తప్పుడు కేసులో అక్రమంగా అరెస్టయిన దార్శనిక నేత చంద్రబాబు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు నుంచి విడుదలైన రోజు ఇది. 53 రోజుల పాటు కక్ష రాజకీయాలతో ఆయన్ను నిర్బంధించారు" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల ప్రార్థనలు, అభిమానుల సమ్మకంతో చంద్రబాబు నిర్బంధం నుంచి బయటకు వచ్చిన ఆ రోజును తన జీవితంలో మర్చిపోలేనని ఆయన తెలిపారు.కాగా, స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సీఐడీ అధికారులు 2023 సెప్టెంబర్ 9న చంద్రబాబును నంద్యాలలో అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఆయన 53 రోజుల పాటు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు. అనంతరం ఆరోగ్య కారణాలతో హైకోర్టు ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో 2023 అక్టోబరు 31న జైలు నుంచి విడుదలయ్యారు. ఆ ఘటన జరిగి నేటికి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా లోకేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఆ 53 రోజుల అక్రమ నిర్బంధంపై కోట్లాది ప్రజల స్పందనను ఎప్పటికీ మరువను: సీఎం చంద్రబాబు



రాజమండ్రి జైలు నుంచి విడుదలై మూడేళ్లు పూర్తయిన సందర్భంగా పోస్ట్
నాటి మద్దతు జీవితంలో మర్చిపోలేనని చంద్రబాబు భావోద్వేగం
ప్రజల సహకారంతో 2047 నాటికి తెలుగు జాతిని నెం.1 చేస్తానని ప్రతిజ్ఞ

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

గత ప్రభుత్వ హయాంలో తాను 53 రోజుల అక్రమ నిర్బంధాన్ని ఎదుర్కొన్నానని, ఆ సమయంలో తనకు అండగా నిలిచిన కోట్లాది ప్రజల మద్దతును జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్వేగభరితంగా పేర్కొన్నారు. సరిగ్గా మూడేళ్ల క్రితం ఇదే రోజున (అక్టోబర్ 31) రాజమండ్రి జైలు నుంచి విడుదలైన సందర్భాన్ని పురస్కరించుకుని, ఆయన శనివారం ఒక సుదీర్ఘమైన, భావోద్వేగభరితమైన సందేశాన్ని పంచుకున్నారు. తన నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఆ 53 రోజులే అత్యంత కఠినమైనవని ఆయన అభివర్ణించారు.

అర్ధరాత్రి అరెస్టు ఒక కుట్ర

గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఘటనలను గుర్తు చేసుకుంటూ, "నాడు విధ్వంస పాలనను ప్రశ్నిస్తుంటే సహించలేని పాలకులు, ప్రజలను, ప్రతిపక్షాలను అణచివేయాలని చూశారు. అందులో భాగంగానే నంద్యాలలో కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా నన్ను అర్ధరాత్రి అన్యాయంగా అరెస్టు చేశారు. అది కుట్రపూరిత అరెస్టు, అక్రమ నిర్బంధం అని అందరికీ తెలుసు" అని చంద్రబాబు ఆరోపించారు. నిర్బంధంతో తనను ఒంటరిని చేయాలనుకున్న కుట్రలు, యావత్ తెలుగు జాతి తిరుగుబాటుతో బద్దలయ్యాయని ఆయన అన్నారు. న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో మళ్లీ ప్రజల్లోకి వచ్చానని తెలిపారు.

ప్రపంచవ్యాప్తంగా వెల్లువెత్తిన మద్దతు

తాను జైల్లో ఉన్నప్పుడు రాష్ట్రం, దేశం అనే తేడా లేకుండా ప్రపంచవ్యాప్తంగా 60కి పైగా దేశాల్లోని తెలుగువారు, ప్రజాస్వామ్యవాదులు స్వచ్ఛందంగా తనకు సంఘీభావం తెలిపారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. "పల్లెల్లో సామాన్య మహిళల నుంచి ప్రపంచస్థాయి కార్పొరేట్ కంపెనీల సీఈవోల వరకు, రైతుల నుంచి సాఫ్ట్‌వేర్ నిపుణుల వరకు, విద్యార్థుల నుంచి ప్రవాసాంధ్రుల వరకు.. సమాజంలోని ప్రతి వర్గం నుంచి వెల్లువెత్తిన మద్దతు అపూర్వం" అని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా, ఎంత నిర్బంధం ఉన్నా గచ్చిబౌలి స్టేడియంలో 'సీబీఎన్ గ్రాటిట్యూడ్' పేరుతో జరిగిన కార్యక్రమంలో వేలాదిగా తరలివచ్చిన యువత, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ప్రొఫెషనల్స్ తన కోసం నినదించిన ఘటన జీవితాంతం గుర్తుండిపోతుందని అన్నారు.

కుటుంబ సభ్యులకు, ప్రజలకు కృతజ్ఞతలు

రాజకీయాలకు ఎప్పుడూ దూరంగా ఉండే తన అర్ధాంగి, కుటుంబ సభ్యులు సైతం 'నిజం గెలవాలి' అంటూ ప్రజల వద్దకు వస్తే, వారితో కలిసి ప్రజలు అడుగు వేసి నిజాన్ని గెలిపించారని చంద్రబాబు అన్నారు. ఆ కష్టకాలంలో తనకు మద్దతు పలికిన ప్రతి పౌరుడికి, కార్యకర్తకు, అభిమానికి, ప్రజాస్వామ్యవాదికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. "నాడు నా కష్టాన్ని తమ కష్టంగా భావించి స్పందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. మీ ప్రేమను, అభిమానాన్ని, నమ్మకాన్ని నా జీవితాంతం నిలబెట్టుకుంటాను. నా కోసం నిలిచిన మీ కోసం చివరి వరకు నిలబడతాను" అని ఆయన హామీ ఇచ్చారు.

మీ భవిష్యత్తే నా సంకల్పం

ప్రజల నమ్మకం, అభిమానమే తన బలమని పునరుద్ఘాటించిన చంద్రబాబు, వారి భవిష్యత్తే తన సంకల్పమని స్పష్టం చేశారు. ప్రజలందరి మద్దతు, సహకారం, భాగస్వామ్యంతో 2047 నాటికి తెలుగు జాతిని ప్రపంచంలోనే నంబర్ 1 స్థానంలో నిలబెడతానని ప్రతిజ్ఞ చేశారు.

ఉద్యోగులను మోసం చేసిన వైసీపీకి స్థానిక ఎన్నికల్లోనూ బుద్ధి చెప్పాలి: అశోక్ బాబు

గత వైసీపీ ప్రభుత్వం ఉద్యోగుల హక్కులను కాలరాసిందన్న అశోక్ బాబు
రివర్స్ పీఆర్సీ, సీపీఎస్ రద్దులో మోసం చేశారని విమర్శ
ఉద్యోగుల జీపీఎఫ్ నిధులను సైతం దారి మళ్లించారని ఆరోపణ
టీడీపీ ప్రభుత్వమే ఉద్యోగులకు అండగా నిలిచిందని వెల్లడి
స్థానిక ఎన్నికల్లో వైసీపీని ఉద్యోగులు తిరస్కరించడం ఖాయం

అమరావతి, అక్టోబర్31(సామాన్యుడి అస్త్రం)

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు అన్యాయం జరిగిందని, వారి సంక్షేమాన్ని కాలరాసిన ఆ పార్టీకి ఇప్పుడు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సర్వీస్ నిబంధనలు ఉల్లంఘించి ఉద్యోగం నుంచి డిస్మిస్ అయిన ఓ మాజీ ఉద్యోగ సంఘ నాయకుడు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి మద్దతు ఇవ్వాలని కోరడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఉద్యోగుల వ్యతిరేకతే వైసీపీ ఓటమికి కారణం

"ఉద్యోగ సంఘ నాయకుడిగా ఉంటూ వైసీపీ పంచన చేరినందుకే ఆయన్ను ప్రభుత్వం డిస్మిస్ చేసింది. ఇప్పుడు వైసీపీ తరపున మాట్లాడటానికి ఆయనకు ఏ నైతికత ఉంది? రాష్ట్రంలో ఒక్క ఉద్యోగి అయినా వైసీపీకి ఓటు వేసే పరిస్థితి ఉందా? 2024 ఎన్నికల్లో 95 శాతానికి పైగా ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్లలో వైసీపీకి వ్యతిరేకంగా ఓటు వేయడం వల్లే ఆ పార్టీ 11 సీట్లకు పరిమితమైంది" అని అశోక్ బాబు అన్నారు. వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పి మోసం చేశారని, చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రివర్స్ పీఆర్సీ ఇచ్చి ఉద్యోగులను నట్టేట ముంచారని ఆరోపించారు. ఉద్యోగుల జీపీఎఫ్ నిధులను సైతం దారి మళ్లించి వాడుకున్నారని గత ప్రభుత్వంపై మండిపడ్డారు.

టీడీపీ హయామే స్వర్ణయుగం

ఉద్యోగుల సంక్షేమంలో వైసీపీ ప్రభుత్వానికి, టీడీపీ ప్రభుత్వానికి నక్కకూ నాగలోకానికీ ఉన్నంత తేడా ఉందని అశోక్ బాబు అన్నారు. "రాష్ట్ర విభజన తర్వాత రూ.15,000 కోట్ల లోటు బడ్జెట్‌లో ఉన్నా, చంద్రబాబు ఉద్యోగులకు 43% ఫిట్‌మెంట్ ఇచ్చారు. అమరావతికి వచ్చిన ఉద్యోగులకు ఉచిత వసతి, వారానికి 5 రోజుల పనిదినాలు కల్పించారు. దేశంలోనే తొలిసారిగా సీపీఎస్ ఉద్యోగులకు ఫ్యామిలీ పెన్షన్, గ్రాట్యుటీ అమలు చేసింది టీడీపీ ప్రభుత్వమే" అని ఆయన వివరించారు.

ఆవు, గేదె నెయ్యిలో తేడాలేంటి? ఎంత వాడాలి?.. ఏది ఆరోగ్యకరం?





- ఆవు, గేదె నెయ్యిలో ఏది మంచిదనే దానికంటే పరిమాణమే కీలకమని నిపుణుల వెల్లడి
- రెండు రకాల నెయ్యిలోనూ సంతృప్త కొవ్వులు అధికంగా ఉంటాయని స్పష్టీకరణ
- ఆవు నెయ్యి పసుపు రంగులో, గేదె నెయ్యి తెల్లగా చిక్కగా ఉంటుంది
- నెయ్యిని మితంగా వాడాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు
- ఆరోగ్యకరమైన ఆహారంలో భాగంగా కొద్ది మొత్తంలోనే చేర్చుకోవాలని సలహా

భారతీయ వంటగదుల్లో నెయ్యికి ప్రత్యేక స్థానం ఉంది. అయితే, ఆవు నెయ్యి మంచిదా? లేక గేదె నెయ్యి మంచిదా? అనే చర్చ తరచూ జరుగుతూనే ఉంటుంది. ఈ రెండింటిలో దేని ఆరోగ్య ప్రయోజనాలు ఎక్కువనే వాదనలు వినిపిస్తున్నప్పటికీ, రకం ఏదైనా నెయ్యిని మితంగా వాడటమే ఆరోగ్యానికి కీలకమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. రెండు రకాల నెయ్యిలోనూ సంతృప్త కొవ్వులు అధికంగా ఉంటాయని, అందుకే వాడకంలో జాగ్రత్తలు తప్పనిసరి అని సూచిస్తున్నారు.

తేడాలు ఏంటి?

ఆవు నెయ్యి, గేదె నెయ్యి మధ్య కొన్ని స్పష్టమైన తేడాలు ఉన్నాయి. ఆవు నెయ్యి బంగారు పసుపు రంగులో, తేలికైన ఆకృతితో, మంచి రుచితో ఉంటుంది. ఆవు పాలలో ఉండే బీటా-కెరోటిన్ అనే పోషకం కారణంగా దీనికి ఈ రంగు వస్తుంది. మరోవైపు గేదె నెయ్యి తెల్లగా, చిక్కగా ఉంటుంది. గేదె పాలలో కొవ్వు శాతం ఎక్కువగా ఉండటం వల్ల దీని రుచి మరింత ఘాటుగా, రిచ్‌గా ఉంటుంది. అయితే, ఒక టీస్పూన్ పరిమాణంలో పోషకాల పరంగా ఈ రెండింటి మధ్య పెద్దగా తేడాలు ఉండవని, కేలరీలు, కొవ్వుల మోతాదు దాదాపు సమానంగానే ఉంటాయని నిపుణులు వివరిస్తున్నారు.


నిపుణులు, డబ్ల్యూహెచ్ఓ సిఫార్సులు

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సిఫార్సుల ప్రకారం, నెయ్యిని పరిమిత పరిమాణంలోనే తీసుకోవాలి. మొక్కల ఆధారిత నూనెల నుంచి లభించే అసంతృప్త కొవ్వులతో కూడిన సమతుల ఆహారంలో భాగంగానే నెయ్యిని చేర్చుకోవాలి. ఏ వ్యక్తి ఎంత నెయ్యి తీసుకోవాలనేది వారి మొత్తం కేలరీల అవసరం, శారీరక శ్రమ, బరువు, ఆరోగ్య చరిత్రపై ఆధారపడి ఉంటుంది. ఏ రకం నెయ్యినీ అపరిమితంగా వాడగలిగే 'సూపర్‌ఫుడ్'గా పరిగణించరాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.అధిక కొలెస్ట్రాల్, గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు, శారీరక శ్రమ తక్కువగా చేసేవారు నెయ్యి వాడకానికి ముందు వైద్యులను లేదా డైటీషియన్‌ను సంప్రదించడం ఉత్తమం. కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు, తృణధాన్యాలతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారంలో భాగంగా రుచి కోసం కేవలం కొద్ది మొత్తంలో నెయ్యిని జోడించుకోవడం మేలని, దీనికి చురుకైన జీవనశైలిని జోడించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

మెట్లు ఎక్కేటప్పుడు ఆయాసం వస్తోందా?

- మెట్లు ఎక్కగానే ఆయాసం వస్తే నిర్లక్ష్యం వద్దంటున్న డాక్టర్లు
- ఫిట్‌నెస్ లోపం ఒక కారణం మాత్రమేనని వివరణ
- ఆస్తమా, బ్రాంకైటిస్ వల్లా ఆయాసం రావచ్చని వెల్లడి
- గుండె సమస్యలు, రక్తహీనత కూడా కారణాలు కావొచ్చని హెచ్చరిక
- ఆయాసం పెరుగుతుంటే వైద్య పరీక్షలు అవసరమని సూచన
- ఛాతీ నొప్పితో తీవ్రమైన ఆయాసం వస్తే అత్యవసర చికిత్స అవసరమయ్యే అవకాశం

మెట్లు ఎక్కగానే ఆయాసం వస్తోందా? కొద్దిదూరం నడిచినా ఊపిరి అందడం లేదా? శారీరక శ్రమ అలవాటు లేకపోవడం వల్ల ఇలా జరుగుతోందని చాలామంది భావిస్తారు. అయితే ప్రతిసారీ ఆయాసాన్ని ఫిట్‌నెస్ లోపంగా భావించి నిర్లక్ష్యం చేయకూడదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్నిసార్లు గుండె, ఊపిరితిత్తుల సమస్యలు, రక్తహీనత కూడా ఇందుకు కారణం కావచ్చు.నేలపై నడవడం కంటే మెట్లు ఎక్కేటప్పుడు శరీరానికి ఎక్కువ శ్రమ అవసరమవుతుంది. కండరాలకు ఆక్సిజన్ ఎక్కువగా అందించాల్సి రావడంతో గుండె వేగంగా కొట్టుకుంటుంది. శ్వాసక్రియ కూడా పెరుగుతుంది. రోజులో ఎక్కువసేపు కూర్చునే అలవాటు ఉన్నవారికి, శారీరక వ్యాయామం తక్కువగా చేసేవారికి, అధిక బరువు ఉన్నవారికి ఈ సమయంలో ఆయాసం రావచ్చు. కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్నాక శ్వాస సాధారణ స్థితికి చేరడం, క్రమంగా వ్యాయామం చేయడంతో సామర్థ్యం పెరగడం ఫిట్‌నెస్ లోపం పాత్రను సూచించవచ్చు. అయితే దీనివల్ల ఇతర ఆరోగ్య సమస్యలు లేవని నిర్ధారించలేం.



వయసు పెరిగే కొద్దీ కండరాల బలం ఎందుకు తగ్గుతుంది?

- వయసుతో కండరాల బలం తగ్గడానికి కొత్త కారణాన్ని గుర్తించిన శాస్త్రవేత్తలు
- కణాల రక్షణ కోసం కండరాలు బలాన్ని త్యాగం చేస్తున్నట్లు వెల్లడి
- కార్డియోలిపిన్ స్థాయిలు తగ్గడం కీలక కారణంగా గుర్తింపు
- ప్రొటీన్ కండరాల మార్పులను నియంత్రిస్తున్నట్లు నిర్ధారణ
- ఎలుకల్లో కార్డియోలిపిన్ పునరుద్ధరణతో కండరాల క్షీణతకు అడ్డుకట్ట
- ముందస్తు మరణాలను కూడా ప్రయోగాల్లో పూర్తిగా నివారించిన పరిశోధకులు

వయసు పెరిగే కొద్దీ కండరాల బలం తగ్గడం సహజం. అయితే దీనికి కారణం కేవలం కండరాలు బలహీనపడటమే కాదని తాజా అధ్యయనం వెల్లడించింది. కణాలు తమను తాము రక్షించుకునేందుకు శక్తిని త్యాగం చేస్తున్నాయని గుర్తించింది. అంటే కండరాలు బలాన్ని కోల్పోవడం వెనుక ఓ రక్షణ వ్యవస్థ పనిచేస్తోందన్నమాట! డెన్మార్క్‌లోని కోపెన్‌హాగెన్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు ఈ విషయాన్ని గుర్తించారు. వయసుతో వచ్చే కండరాల క్షీణతకు కొత్త చికిత్సలు అభివృద్ధి చేసే దిశగా ఈ పరిశోధన



ఆశలు రేకెత్తిస్తోంది.

కండరాల్లో ఏం మార్పులు జరుగుతాయి?

మన శరీరంలోని కండరాల్లో ప్రధానంగా రెండు రకాల ఫైబర్లు ఉంటాయి. ఫాస్ట్ ట్విచ్ ఫైబర్లు వేగంగా, ఎక్కువ బలంతో పనిచేస్తాయి. అయితే త్వరగా అలసిపోతాయి. స్లో ట్విచ్ ఫైబర్లు ఎక్కువసేపు పనిచేయగలవు. వీటికి శక్తిని అందించడంలో మైటోకాండ్రియా కీలక పాత్ర పోషిస్తుంది. వయసు పెరిగే కొద్దీ మైటోకాండ్రియా పనితీరు తగ్గుతుంది. దీంతో వేగంగా పనిచేసే ఫైబర్లు తగ్గి, నెమ్మదిగా పనిచేసే ఫైబర్ల సంఖ్య పెరుగుతుంది.

కీలకంగా మారిన కార్డియోలిపిన్

ఈ మార్పుల వెనుక కార్డియోలిపిన్ అనే కొవ్వు అణువు కీలక పాత్ర పోషిస్తున్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఇది మైటోకాండ్రియా లోపలి పొర నిర్మాణాన్ని కాపాడుతుంది. శక్తి ఉత్పత్తికి సహకరిస్తుంది. వయసు పెరిగే కొద్దీ ఎలుకలు, మనుషుల కండరాల్లో ఈ అణువు స్థాయిలు తగ్గుతున్నట్లు గుర్తించారు. ఫలితంగా మైటోకాండ్రియా పనితీరు దెబ్బతింటోంది.

బలం కంటే రక్షణకే ప్రాధాన్యం

కార్డియోలిపిన్ తగ్గినప్పుడు మైటోకాండ్రియాలో రియాక్టివ్ ఆక్సిజన్ స్పీషీస్ (ఆర్ఓఎస్) అనే క్రియాశీల అణువులు ఎక్కువగా ఉత్పత్తవుతాయి. ఇవి కణాలకు హాని కలిగించగలవు. అయితే కండరాల్లో ఫైబర్ల మార్పునకు సంకేతాలుగా కూడా పనిచేస్తాయి. ఈ సమయంలో జు== అనే ప్రొటీన్ కండరాల మార్పులను నియంత్రిస్తుంది. కణాలు అదనంగా అందిన గ్లూకోజ్‌ను శక్తి కోసం కాకుండా యాంటీఆక్సిడెంట్ల తయారీకి మళ్లిస్తాయి. తద్వారా నష్టాన్ని తగ్గించుకుంటాయి. అంటే కండరాలు తమ బలాన్ని తగ్గించుకుని కణాల మనుగడకు ప్రాధాన్యమిస్తున్నాయి.

ఎలుకల్లో ప్రయోగం.. కండరాల క్షీణతకు అడ్డుకట్ట

ఈ పరిశోధనలో భాగంగా శాస్త్రవేత్తలు చిన్న వయసున్న ఎలుకల్లో కార్డియోలిపిన్ స్థాయిలను తగ్గించారు. దీంతో వాటి కండరాల్లోనూ వృద్ధాప్యంలో కనిపించే మార్పులే వచ్చాయి. అనంతరం ఈ అణువు స్థాయిలను సాధారణ స్థాయిలో మూడింట రెండొంతుల వరకు పునరుద్ధరించారు. దీంతో కండరాల క్షీణత తిరగబడటమే కాకుండా, ముందస్తు మరణాలనూ పూర్తిగా అడ్డుకోగలిగారు. అయితే ఈ ఫలితాలు ప్రస్తుతం ఎలుకల్లో మాత్రమే నిరూపితమయ్యాయి. మనుషుల్లోనూ ఇదే ఫలితాలు వస్తాయా? అనేది ఇంకా తేలాల్సి ఉంది.

భవిష్యత్తులో కొత్త చికిత్సలకు అవకాశం

కార్డియోలిపిన్ స్థాయిలను పెంచడం, ప్రొటీన్ పనితీరును ప్రభావితం చేయడం ద్వారా వయసుతో వచ్చే కండరాల బలహీనతను తగ్గించవచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. ఇప్పటికే కార్డియోలిపిన్ స్థిరత్వాన్ని కాపాడే ఎలామిప్రెటైడ్ ఔషధానికి అరుదైన బార్ట్ సిండ్రోమ్ చికిత్సలో అమెరికా ఎఫ్‌డీఏ అనుమతి ఇచ్చింది. అయితే సాధారణ వృద్ధాప్యంతో వచ్చే కండరాల క్షీణతకు ఈ ఔషధం పనిచేస్తుందా? అనేది ఇంకా నిర్ధారణ కాలేదు. ఈ పరిశోధన భవిష్యత్తులో కొత్త చికిత్సలకు మార్గం చూపవచ్చని శాస్త్రవేత్తలు ఆశిస్తున్నారు.

డయాబెటిస్ నియంత్రణకు వ్యాయామం..

- మధుమేహ నియంత్రణలో క్రమం తప్పని వ్యాయామం కీలక పాత్ర
- కండరాలు గ్లూకోజ్‌ను వాడుకోవడంతో రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుముఖం
- వ్యాయామానికి ముందు, తర్వాత షుగర్ లెవెల్స్ చెక్ చేసుకోవడం ముఖ్యం
- కొత్త వ్యాయామం మొదలుపెట్టే ముందు వైద్యుడిని సంప్రదించడం తప్పనిసరి
- వారానికి 150 నిమిషాల మోస్తరు వ్యాయామం చేయాలని నిపుణుల సిఫార్సు

మధుమేహం (డయాబెటిస్) ఉన్నవారికి క్రమం తప్పని శారీరక శ్రమ ఒక వరంలాంటిదని, జీవనశైలిలో దీనిని భాగం చేసుకోవడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను సమర్థంగా అదుపులో ఉంచుకోవచ్చని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. వ్యాయామం చేసినప్పుడు కండరాలు శక్తి కోసం రక్తంలోని గ్లూకోజ్‌ను (చక్కెరను) వినియోగించుకుంటాయి. దీనివల్ల సహజంగానే షుగర్ లెవెల్స్ తగ్గుముఖం పడతాయి. అంతేకాకుండా శరీరం ఇన్సులిన్‌కు మెరుగ్గా స్పందించేలా (ఇన్సులిన్ సెన్సిటివిటీ) చేయడంలో వ్యాయామం కీలక పాత్ర పోషిస్తుంది.

వ్యాయామం వల్ల కలిగే ప్రయోజనాలు

డయాబెటిస్ యూకే వంటి అంతర్జాతీయ ఆరోగ్య సంస్థల ప్రకారం.. వ్యాయామం చేస్తున్నప్పుడు, ఆ తర్వాత కూడా రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి.



ఇది దీర్ఘకాలంలో మధుమేహాన్ని అదుపులో ఉంచడానికి ఎంతగానో సహాయపడుతుంది. కొన్ని రకాల టైప్ 2 డయాబెటిస్ కేసులలో వ్యాధి తిరగబెట్టే అవకాశం కూడా వ్యాయామం ద్వారా మెరుగుపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి.నడక, ఈత, సైక్లింగ్ వంటి ఏరోబిక్ వ్యాయామాలు సాధారణంగా షుగర్ లెవెల్స్‌ను తగ్గిస్తాయి. అయితే, బరువులు ఎక్కువగా ఎత్తడం వంటి తీవ్రమైన వ్యాయామాలు చేసినప్పుడు మాత్రం కొందరిలో తాత్కాలికంగా రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే అవకాశం ఉంటుంది.

ఎలా ప్రారంభించాలి?

వ్యాయామం అలవాటు లేనివారు నెమ్మదిగా ప్రారంభించడం చాలా ముఖ్యం. రోజుకు 10 నుంచి 15 నిమిషాల నడకతో మొదలుపెట్టి, క్రమంగా సమయాన్ని, వేగాన్ని పెంచుకోవాలి. రోజూ ఒకే రకమైన వ్యాయామం చేయడం విసుగ్గా అనిపిస్తే, మీకు నచ్చిన, ఆనందాన్నిచ్చే ఇతర శారీరక శ్రమలను ఎంచుకోవచ్చు. బయటకు వెళ్లలేని పరిస్థితుల్లో ఇంట్లోనే మెట్లు ఎక్కడం, ఫోన్‌లో మాట్లాడుతూ అటూ ఇటూ తిరగడం వంటివి చేయవచ్చు. బరువుల కోసం ప్రత్యేకంగా జిమ్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఇంట్లోని తేలికపాటి వస్తువులతోనే సాధారణ కండరాల వ్యాయామాలు చేసుకోవచ్చు.

తప్పనిసరి భద్రతా చర్యలు

వ్యాయామం ఎంత ముఖ్యమో, దానిని సురక్షితంగా చేయడం అంతకంటే ముఖ్యం. ముఖ్యంగా ఇన్సులిన్ లేదా కొన్ని ప్రత్యేక మందులు వాడుతున్న వారు వ్యాయామానికి ముందు, తర్వాత తప్పనిసరిగా రక్తంలో చక్కెర స్థాయిలను పరీక్షించుకోవాలి. వ్యాయామం వల్ల ఒక్కోసారి షుగర్ లెవెల్స్ బాగా పడిపోయే (హైపోగ్లైసీమియా) ప్రమాదం ఉంటుంది. దీన్ని నివారించడానికి, వెంటనే శక్తినిచ్చే పండ్ల రసాలు, గ్లూకోజ్ బిస్కెట్లు వంటి కార్బోహైడ్రేట్లు అందుబాటులో ఉంచుకోవాలి.అలాగే, గుండె, కిడ్నీలు, కళ్లు లేదా పాదాలకు సంబంధించిన సమస్యలు ఉన్నవారు అధిక శ్రమతో కూడిన వ్యాయామాలకు దూరంగా ఉండాలి. వీరు నిపుణుల సలహాతో తక్కువ ప్రభావం చూపే వ్యాయామాలను ఎంచుకోవడం ఉత్తమం. సరైన పాదరక్షలు ధరించడం చాలా ముఖ్యం. అలసటగా అనిపించినప్పుడు వెంటనే వ్యాయామం ఆపి విశ్రాంతి తీసుకోవాలి. ఏ కొత్త వ్యాయామ ప్రణాళికను ప్రారంభించే ముందైనా మీ వైద్యుడిని సంప్రదించి, వారి సలహా తీసుకోవడం అత్యంత ఆవశ్యకం.సాధారణంగా నిపుణులు వారానికి కనీసం 150 నిమిషాల పాటు మోస్తరు ఏరోబిక్ వ్యాయామంతో పాటు, వారానికి రెండు రోజులు కండరాలను బలోపేతం చేసే వ్యాయామాలు చేయాలని సిఫార్సు చేస్తున్నారు. అయితే, ఇది ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితి, అవసరాలకు అనుగుణంగా మారుతుంది.

పక్షవాతానికి, విటమిన్ బీ6కి సంబంధం.. యువతకు అలర్ట్!

యువతలో పక్షవాతం కేసులు పెరగడానికి, వారి శరీరంలో విటమిన్ బీ6 స్థాయిలు తక్కువగా ఉండటానికి మధ్య బలమైన సంబంధం ఉన్నట్టు బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్ (నిమ్హాన్స్) జరిపిన తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఇస్కీమిక్ స్ట్రోక్ (మెదడుకు రక్త సరఫరా చేసే నాళాల్లో అడ్డంకులు ఏర్పడటం) బారినపడిన యువతీయువకులలో ఈ విటమిన్ లోపం స్పష్టంగా కనిపించిందని పరిశోధకులు తెలిపారు. ప్రపంచ పక్షవాత దినోత్సవం (అక్టోబర్ 29) సందర్భంగా ఈ అధ్యయన వివరాలు 'క్లినికా కిమికా ఆక్టా' అనే అంతర్జాతీయ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.ఈ పరిశోధనలో భాగంగా, ఇస్కీమిక్ స్ట్రోక్‌కు గురైన 171 మంది యువకులు, పూర్తి ఆరోగ్యంతో ఉన్న 249 మందిని నిమ్హాన్స్ పరిశోధకులు పోల్చి చూశారు.



ద్వంద్వ ప్రమాణాలపై అనుపమ పరమేశ్వరన్ ఆవేదన

యంగ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ సోషల్ మీడియాలో పెట్టిన ఒక ఎమోషనల్ పోస్ట్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. మనుషుల ప్రవర్తనలోని ద్వంద్వ ప్రమాణాలపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి పేరునూ నేరుగా ప్రస్తావించనప్పటికీ, ఆమె వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి."ఒకప్పుడు మిమ్మల్ని తప్పు చేసినట్టు భావించేలా చేసిన పనులే, పాత్రలు తారుమారైనప్పుడు సర్వసాధారణంగా మారడం విచిత్రంగా ఉంటుంది" అంటూ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో అనుపమ పేర్కొన్నారు. సంతోషంగా ఉండటం, ఇష్టమైన వారిని మెచ్చుకోవడం వంటి చిన్న చిన్న విషయాలను కూడా తప్పుగా చిత్రీకరించారని, పదేపదే వివరణలు ఇచ్చుకునేలా చేసి, క్షమాపణలు చెప్పే స్థితికి నెట్టారని ఆమె వాపోయారు.అయితే, అవే పనులను ఇప్పుడు ఇతరులు ఎలాంటి మొహమాటం లేకుండా బహిరంగంగా చేస్తున్నారని, దీన్నిబట్టి "సమస్య మనం ఏం చేశామన్నది కాదు, అది ఎవరు చేశారన్నదే ముఖ్యం" అని తనకు అర్థమైందని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా తన ఫాలోవర్స్‌కు కూడా అనుపమ ఒక విజ్ఞప్తి చేశారు. ఎవరి కామెంట్‌కు రిప్లై ఇచ్చానో పోల్చి చూస్తూ తనకు ట్యాగ్‌లు, మెసేజ్‌లు పెట్టవద్దని కోరారు. "నాకు సోషల్ మీడియాకు అతీతంగా సొంత బాధ్యతలు, పోరాటాలు ఉన్నాయి. ఒత్తిడి కోసం ఆన్‌లైన్‌లో నటిస్తూ బతకలేను" అని ఆమె స్పష్టం చేశారు.



బాక్సాఫీస్ వద్ద వెంకీ విక్టరీ

విక్టరీ వెంకటేశ్ ప్రధాన పాత్రలో నటించిన 'ఆదర్శ కుటుంబం హౌస్ నంబర్ 47' సినిమా వద్ద మంచి ఆరంభాన్ని అందుకుంది. విడుదలైన మొదటి రోజే ప్రేక్షకుల నుంచి వచ్చిన స్పందనతో రూపంలో రూ.16.65 కోట్ల +తీశీం వసూళ్లు సాధించినట్లు వెల్లడించాయి. ఈ ఓపెనింగ్‌తో 2026లో తొలి రోజు అత్యధిక వసూళ్లు సాధించిన తెలుగు సినిమాల జాబితాలో టాప్-7లో చోటు సంపాదించింది. వెంకటేశ్ కెరీర్‌లోనూ ఈ ప్రత్యేకంగా నిలిచింది. సినిమా విడుదలకు ముందే రూపంలో మంచి ఆసక్తి కనిపించింది. ఈ సినిమా తొలి రోజు వసూళ్లలో తెలుగు రాష్ట్రాలు కీలక పాత్ర పోషించాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి కలిపి రూ.9.25 కోట్ల +తీశీం వసూళ్లు వచ్చినట్లుచెబుతున్నాయి.



'డెమోక్రటిక్ సంఘ' నుంచి తప్పుకున్న రెజీనా



ప్రముఖ నటి రెజీనా కసాండ్రా అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. తాను సహ-వ్యవస్థాపకురాలిగా వ్యవహరించిన 'డెమోక్రటిక్ సంఘ' అనే స్వచ్ఛంద సంస్థ నుంచి పూర్తిగా తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో ఒక అధికారిక ప్రకటనను విడుదల చేశారు. సహ-వ్యవస్థాపకురాలిగా, సభ్యురాలిగా కూడా సంస్థ నుంచి వైదొలగుతున్నట్లు స్పష్టం చేశారు.హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ కేంద్రంగా దీప్తి అలపాటితో కలిసి రెజీనా ఈ ఎన్జీవోను ప్రారంభించినట్లు తెలుస్తోంది. అయితే, సంస్థ నుంచి ఎందుకు వైదొలగుతున్నారనే కచ్చితమైన కారణాన్ని ఆమె వెల్లడించలేదు.

'ఇరుముడి' మేకర్స్‌కు తెలంగాణ ప్రభుత్వం నోటీసులు




మాస్ మహారాజా రవితేజ హీరోగా ఇటీవల విడుదలై విజయం సాధించిన 'ఇరుముడి' చిత్రం కొత్త వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమాలో నటించిన బాలనటి విషయంలో బాలకార్మిక చట్టంలోని నిబంధనలను పాటించలేదనే ఆరోపణలపై చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్‌కు తెలంగాణ కార్మిక శాఖ నోటీసులు జారీ చేసింది.జైలోక్‌సత్తా సోషల్ జస్టిస్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు చొల్లేటి మహేశ్ బాబు చేసిన ఫిర్యాదు ఆధారంగా అధికారులు ఈ చర్యలు చేపట్టారు. శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఈ ఆగస్టులో విడుదలై మంచి విజయం సాధించింది. ఇందులో రవితేజ కూతురు మణెమ్మ పాత్రలో బేబీ నక్షత్ర నటించి ప్రేక్షకులను మెప్పించింది. అయితే, చైల్డ్ ఆర్టిస్ట్‌గా ఆమెను తీసుకోవడంలో చట్టపరమైన నిబంధనలు ఉల్లంఘించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ జారీ చేసిన నోటీసులో పలు కీలక అంశాలపై వివరణ కోరారు.

మహాకాళేశ్వరుడి సన్నిధిలో మిల్కీ బ్యూటీ

టాలీవుడ్ మిల్కీ బ్యూటీ తమన్నా మరోసారి వార్తల్లో నిలిచారు. ఈసారి సినిమాలతో కాకుండా తన భక్తి భావంతో కూడిన సంప్రదాయ వస్త్రధారణతో అభిమానుల దృష్టిని ఆకర్షించారు. మధ్యప్రదేశ్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఉజ్జయినిలో ఉన్న శ్రీ మహాకాళేశ్వరుడి ఆలయాన్ని ఆమె దర్శించుకున్నారు. స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు

ఆలయానికి వచ్చిన తమన్నా లుక్ ఇప్పుడు ప్రత్యేక ఆకర్షణగా మారింది. పసుపు రంగు చీర, ఆకుపచ్చ బ్లౌజ్ ధరించి, నుదుటన పెద్ద కుంకుమ బొట్టు పెట్టుకుని ఎంతో సంప్రదాయబద్ధంగా కనిపించారు. సాధారణంగా వెండితెరపై గ్లామరస్ లుక్స్‌తో అలరించే ఈ ముద్దుగుమ్మ.. ఆలయంలో మాత్రం పూర్తిగా భక్తి రంగులో మెరిసిపోయారు. ఆమె సింపుల్ అండ్ ట్రెడిషనల్లుక్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది.సినీ తారలు ప్రముఖ ఆలయాలను సందర్శించడం కొత్తేమీ కాకపోయినా.. తమన్నా ధరించిన సంప్రదాయ చీరకట్టు, ఆధ్యాత్మికత ఉట్టిపడే రూపం మాత్రం



నెటిజన్ల దృష్టిని ప్రత్యేకంగా ఆకర్షిస్తోంది. గ్లామర్‌తోపాటు సంప్రదాయ వస్త్రధారణలోనూ తనదైన అందంతో మెప్పిస్తున్నారు. ఈ ఆలయ సందర్శనకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియా (లో అభిమానుల మధ్య చర్చనీయాంశంగా మారాయి.మొత్తానికి మహాకాళేశ్వరుడి సన్నిధిలో తమన్నా దర్శనం ఒకవైపు ఆమె భక్తిభావాన్ని చాటగా.. మరోవైపు ఆమె సంప్రదాయ లుక్ అభిమానులను ఫిదా చేస్తోంది. మిల్కీ బ్యూటీ కొత్త లుక్‌పై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఆమె అభిమానులు ఈ ఫొటోలను విస్తృతంగా పంచుకుంటున్నారు. తమన్నా చీరకట్టు (ఇప్పుడు నెట్టింట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

సుకేశ్ కేసు: నటి నోరా ఫతేహీకి ఢిల్లీ హైకోర్టు సమన్లు



బాలీవుడ్ నటి, డ్యాన్సర్ నోరా ఫతేహీకి ఢిల్లీ హైకోర్టు సమన్లు జారీ చేసింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సుకేశ్ చంద్రశేఖర్ రూ. 200 కోట్ల మనీలాండరింగ్, దోపిడీ కేసులో ప్రాసిక్యూషన్ తరపున సాక్షిగా హాజరుకావాలని ఆదేశించింది. నవంబర్ 2న వ్యక్తిగతంగా కోర్టు ముందు హాజరు కావాలని స్పష్టం చేసింది. ఈ కేసుకు సంబంధించి దాఖలు చేసిన మూడో అనుబంధ ఛార్జిషీట్‌లో నోరా ఫతేహీని ప్రాసిక్యూషన్ విట్నెస్ (పిడబ్ల్యూ-3)గా చేర్చారు.సీనియర్ అధికారులమంటూ బెదిరింపులకు పాల్పడిన సుకేశ్ చంద్రశేఖర్... 2020-21 మధ్య ఢిల్లీలోని రోహిణి జైలు నుంచే ఓ పెద్ద దోపిడీ రాకెట్‌ను నడిపినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. రాన్‌బాక్సీ మాజీ ప్రమోటర్ శివిందర్ మోహన్ సింగ్ భార్య అదితి సింగ్‌ను టార్గెట్ చేసి, జైలులో ఉన్న ఆమె భర్తను విడిపిస్తానని నమ్మించి ఆమె నుంచి దాదాపు రూ. 200 కోట్లు వసూలు చేశాడనే ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. ఈ వ్యవహారంపై ఢిల్లీ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం విచారణ జరిపి... మహారాష్ట్ర కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్ కింద అభియోగాలు నమోదు చేసింది.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.